# తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

తెలుగు దిన పత్రిక

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com



best deal

HEALTH & WEALTH

"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."

We create opportunities | 9640707117 (What's up only)



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 193 గురువారం 19 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


### తెలంగాణ నీటి హక్కుల విషయంలో

# రాజీపడే ప్రసక్తే లేదు

- నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్
- బీఆర్ఎస్ అబద్ధాలు చెప్పడం మానుకోవాలి
- తెలంగాణ నీటి వాటాలో చుక్క నీటిని కూడా వదులుకోం
- బీఆర్ఎస్ హయాంలో ఏపీకే అధికంగా నీటి వినియోగం
- కాంగ్రెస్ వచ్చాక తెలంగాణకే 24 టీఎంసీలు ఎక్కువమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కృష్ణా జలాల వినియోగంపై బీఆర్ఎస్‌కు ఉత్తమ్ కౌంటర్



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 18 :

'తెలంగాణ నదీ జలాల్లో చుక్క నీటి వాటాను కూడా వదులుకోం. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాలను ఏపీ ఎక్కువగా వాడుకుంది. మేం వచ్చాకనే తెలంగాణ ఎక్కువ నీళ్లను వినియోగించుకుంటోంది. బీఆర్ఎస్ అబద్దాలు చెప్పడం మానేయాలి' అంటూ నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెబుతోంది. కేటీఆర్ మాటలు తీవ్రంగా ఖండిస్తున్నాను. కేంద్ర జల్ జీవన్ మంచి నీటి పథకం కింద ఏపీ.. 1.8 ఎంజీ లు తరలించే పనికి శ్రీకారం చుట్టింది. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాం. దీనిపై కేంద్రానికి, కేఆర్ఎంబీకి మా అభ్యంతరాలు చెప్పాం. ఆ పనులు ఆపించడానికి అన్నీ విధాలుగా ప్రయత్నిస్తున్నాం. మేము మీలా ఏపీ పార్టీలు, నేతలతో లాలూచీ పడే వ్యక్తులం కాదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో కృష్ణా జలాలను ఏపీయే ఎక్కువగా వినియోగించుకుంది. కృష్ణా నుంచి ఏపీ 4460 ఎంజీలు తరలిస్తే తెలంగాణ 1993 ఎంజీలు మాత్రమే వినియోగించుకుంది. మేం వచ్చాక ఏపీ 98.16 ఎంజీలు తరలిస్తే.. తెలంగాణ 122.74 ఎంజీ వినియోగించుకుంది. - మిగతా 2 లో



### ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ వల్లే తెలంగాణకు ఎక్కువ నష్టం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్న కేటీఆర్
- సాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీ 90 టీఎంసీల నీటి మళ్లింపునకు యత్నిస్తోందని ఆరోపణ
- జల్ జీవన్ మిషన్ పేరుతో నీటి వినియోగానికి కేంద్రం సహకరిస్తోందని విమర్శ

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 18 :

తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. - మిగతా 2 లో

### ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్ ఎందుకు మౌనంగా ఉంది?



- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత
- నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ జలాల వివాదంపై కవిత స్పందన
- రేవంత్ రెడ్డి అనుమతితోనే ఈ పనులు జరుగుతున్నాయా అని నేరుగా ప్రశ్న
- భారీ నిర్మాణ పనులపై ప్రభుత్వానికి కనీస నిఘా సమాచారం లేదా అని నిలదీత

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 18 :

నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టన్నెల్ పనులు చేపట్టినా రేవంత్ ప్రభుత్వం మౌనంగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. పొరుగు రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టు పనులు చేపడుతున్నా రేవంత్ - మిగతా 2 లో

### ఆయుష్మాన్ భారత్ ప్యాకేజీలను

# 112కు పెంచాలని యోచన!

- మోదీ సర్కార్ కీలక నిర్ణయం
- ప్రభుత్వ ఆస్పత్రులకు కేటాయించిన పీఎం
- జేఏవై ప్యాకేజీలను 112కు విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది



తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 18 :

ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రత్యేకంగా కేటాయించిన చికిత్సల పరిధిని గణనీయంగా పెంచాలని మోదీ సర్కార్ యోచిస్తోంది. ఇందులో భాగంగా ఆరోగ్య ప్రయోజన ప్యాకేజీల సంఖ్యను - మిగతా 2 లో

### కశ్మీర్‌లో భద్రతా

# దళాల భారీ విజయం



- మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ లతీఫ్ భట్ హతం
- కుల్గాం ఎన్‌కౌంటర్‌లో లష్కరే తొయిబా 'కేటగిరీ-ఎ' ఉగ్రవాది లతీఫ్ భట్ హతం
- మసీదులో నక్కిన అతడు లొంగిపోవడానికి నిరాకరించి కాల్పులు జరపిన వైనం
- కశ్మీర్ లోయలో మిగిలిన ఏకైక స్థానిక ఉగ్రవాది లతీఫ్ భట్
- లష్కర్‌లో చేరిన సరిగ్గా ఏడాదికి లతీఫ్ అంతం
- పోలీస్ అధికారి, ఇద్దరు వలస కార్మికుల హత్యల్లో ఇతడికి ప్రమేయం

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 18 :

జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తొయిబా మోస్ట్ వాంటెడ్ 'కేటగిరీ-ఎ' ఉగ్రవాది లతీఫ్ భట్ (23) హతమయ్యాడు. స్థానిక మసీదులో నక్కి ఉన్న అతడిని ప్రాణాలతో పట్టుకునేందుకు వీడియో కాల్ ద్వారా లొంగిపోవాలని బలగాలు అవకాశం ఇచ్చినా నిరాకరించాడు. బలగాలపైకి కాల్పులు జరపడంతో భద్రతా సిబ్బంది - మిగతా 2 లో

### ఎస్బీఐ ఖాతాదారులకు అలర్ట్


- నేడు తెల్లవారుజామున యూపీఐ సేవలు బంద్
- నవంబర్ 19 తెల్లవారుజామున 1:15 నుంచి 2:00 వరకు యూపీఐ బంద్
- షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ కారణంగా సేవలకు తాత్కాలిక అంతరాయం
- గూగుల్ పే, ఫోన్‌పే వంటి యాప్స్‌లో ఎస్బీఐ యూపీఐ పనిచేయదు
- యూపీఐ లైట్ సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయి
- చిన్న లావాదేవీల కోసం యూపీఐ లైట్ వాడుకోవాలని ఎస్బీఐ సూచన

2 లో..

### కోళ్లలో బర్డ్‌ఫ్లూ నివారణకు

# తొలి స్వదేశీ టీకా రెడీ!

- కోళ్లలో బర్డ్‌ఫ్లూ నివారణ కోసం తొలి స్వదేశీ హెచ్5ఎన్1 టీకా
- నవంబర్ 20న భోపాల్‌లో విడుదల చేయనున్న కేంద్రమంత్రి శివరాజ్ సింగ్
- ఈ ఇన్యాక్టివేటెడ్ టీకాను అభివృద్ధి చేసిన ఐసీఏఆర్-నిహ్సాడ్
- ఈ టీకాతో పౌల్ట్రీ రైతులకు తగ్గనున్న ఆర్థిక నష్టాలు




తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 18 :

కోళ్లలో ప్రాణాంతక బర్డ్‌ఫ్లూ వైరస్‌ను అడ్డుకునేందుకు భారతదేశం చారిత్రక విజయాన్ని సాధించింది. దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ హెచ్5ఎన్1 (క్లేడ్ 2.3.2.1ఎ) బర్డ్‌ఫ్లూ టీకాను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నవంబర్ 20న జాతికి అంకితం చేయనున్నారు. - మిగతా 2 లో

### ప్రజల ప్రాణాలే


# తొలి ప్రాధాన్యత



- శుక్రవారం మధ్యాహ్నం తీరం దాటనున్న అక్వాన్ తుఫాను
- అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన అనిత
- విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడి

తొలివార్త,అమరావతి, నవంబర్ 18 :

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను తీవ్ర తుపానుగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుపాను ముప్పుపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉండటంతో రాబోయే 48 గంటల పాటు రాష్ట్ర యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ప్రస్తుతం ఈ తుపాను గంటకు 3 కిలోమీటర్ల మందగమనంతో కదులుతూ మరింత బలపడుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శుక్రవారం మధ్యాహ్నానికి నెల్లూరు – విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం - మిగతా 2 లో



ఏపీకి జంట తుపాన్ల వేళ

### కర్ణాటక పెద్ద మనసు


- సీఎం డీకే శివకుమార్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు
- విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణలో అండగా నిలిచిన కర్ణాటక సిబ్బంది
- 68 బృందాలుగా 592 మంది ఏపీకి వచ్చి పనులు
- విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించడంలో కీలక పాత్ర

తొలివార్త,అమరావతి, నవంబర్ 18 :

ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసిన 'అర్నబ్', 'మురసు' జంట తుపాన్ల విధ్వంసం నుంచి కోలుకునే క్రమంలో విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు సకాలంలో అండగా నిలిచిన కర్ణాటక ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు - మిగతా 2 లో

# ఈసారి కూడా అదే సమన్వయం ఉండాలి

- 23 పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలపై చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- గ్రామస్థాయి నుంచి పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచన
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్ఘాటన



తొలివార్త,అమరావతి, నవంబర్ 18 :

రాష్ట్రంలో జరగనున్న 23 పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ముఖ్య నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సన్నద్ధత, క్షేత్రస్థాయి వ్యూహాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రస్థాయిలో కూటమి పార్టీల మధ్య ఉన్న సఖ్యత, సమన్వయం క్షేత్రస్థాయిలోనూ కనిపించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలోనే బలమైన నాయకత్వం రూపుదిద్దుకోవాలని, స్థానిక సమస్యలకు అక్కడే పరిష్కారం లభించే వాతావరణం రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు మంచి, చెడులను బేరీజు - మిగతా 2 లో

# సంపాదకీయం

## యుద్ధంలోనూ ఓడినట్టేనా..

మధ్యంతర ఎన్నికలు కాస్తదూరంగా ఉన్నప్పుడు, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాదాపు ప్రతీరోజూ ఇరాన్‌ను అమెరికాతో కాళ్ళబేరానికి రాకపోతే దుంపనాశనం తప్పదని బెదిరించేవారు. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఆయన స్వరంలో మార్పువచ్చింది. అవి ముగిసేవరకూ ఇరాన్‌మీద కయ్యానికి కాలుదువ్వనని హామీ ఇచ్చారు, మాట నిలబెట్టుకున్నారు కూడా. ఇప్పుడు ఎన్నికలు ముగిశాయి కనుక ఆయన మళ్ళీ భేరీలు మోగించాలి, రణనినాదాలు చేయాలి. కానీ, తిరిగి యుద్ధంలోకి దిగే, లేదా కొనసాగించే ఆలోచన తనకు లేదన్నట్టుగా ఆయన మాట్లాడుతున్నారు. తమ గల్ఫ్ మిత్రదేశాలు యుద్ధం వద్దంటూ అదేపనిగా ఒత్తిడిచేస్తున్నాయని, తాను కూడా కాలుదువ్వే ఆలోచనలో లేనన్నది ఆయన వ్యాఖ్యల సారాంశం.ఇదంతా మధ్యంతర ఎన్నికల ఫలితాల ప్రభావమే అన్నది ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. ట్రంప్ వీరంగాలను మిగతా ప్రపంచమంతా చేష్టలుడిగి చూస్తూంటే, అమెరికన్ ఓటరే ఆయనకు ముకుతాడు వేశాడు. ఇరాన్‌మీద తాము చేస్తున్నది యుద్ధం కాదనీ, అది ఎప్పుడు ముగుస్తుందో తెలియదని ఆ మధ్యన వ్యాఖ్యానించిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు కూడా ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుక్షణమే అది యుద్ధమేనని జ్ఞానోదయం కలిగింది. ఇరాన్‌తో పెట్టుకున్నందువల్లనే ఘోరంగా ఓడిపోయామని గోసపడ్డాడు ఆయన. వాన్స్ వ్యాఖ్యలు నిజమేనని అధ్యక్షులవారు కూడా ఒప్పుకుంటూనే, ఇరాన్‌వద్ద అణ్వాయుధాలు లేకుండా చేయడానికి యుద్ధం తప్పడం లేదని సమర్థించుకున్నారు. ట్రంప్, వాన్స్ మధ్య ఇరాన్ యుద్ధం అగాధాన్ని పెంచిందని, వాన్స్ తన రాజకీయ భవిష్యత్తు విషయంలో పునరాలోచనలో పడ్డారని, ఒకప్పుడు ట్రంప్ తరువాత కాబోయే అధ్యక్షుడు అనుకున్న ఈయన 2028 ఎన్నికల్లో పోటీచేయాలా వద్దా అన్న సంశయంలో మునిగితేలుతున్నారని వార్తలు విన్నాం. యుద్ధానికి దూరంగా జరుగుతూ ఇలా చేతులు దులిపేసుకుంటున్న వాన్స్‌ను ట్రంప్ ఇరాన్ చర్చల నుంచి తప్పించేసి, డెమోక్రాటిక్ పార్టీ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో అవినీతి, నేరాలమీద పనిచేయమంటూ పంపేశారు. ఇరాన్‌ను అణ్వాయుధరహితం చేయడానికే యుద్ధమనీ, అది ఆగాలంటే ఇరాన్ దిగివచ్చి తనతో ఒప్పందం కుదుర్చుకోవాలని మొన్నటివరకూ అంతగట్టిగా చెప్పిన ట్రంప్ ఇప్పుడు ఎలాంటి ఒప్పందం అవసరం లేదంటున్నారు. ఇరాన్‌కు చెందిన వందల బిలియన్ డాలర్లు, హోర్ముజ్ జలసంధి తన గుప్పిట్లోనే ఉన్నాయి కనుక, ఇరాన్ ఆర్థికవ్యవస్థ తనకు తానుగానే కుప్పకూలిపోతోంది కనుక యుద్ధం అవసరం లేకుండానే దానంతటదే దారికి వస్తుందంటున్నారు ఆయన. అన్ని సభల్లోనూ డెమోక్రాట్లకు అధిపత్యం కట్టబెట్టిన ఎన్నికల ఫలితాలే కాదు, సంప్రదాయ రిపబ్లికన్ ఓటర్లకు సైతం తనమీద మనసు విరిగిపోవడానికి ఇరాన్‌తో యుద్ధం, దాని పర్యవసానాలే కారణమని పలుసర్వేలు కూడా నిర్ధారించిన నేపథ్యంలో, మళ్ళీ ఆ జోలికి పోవద్దని ట్రంప్ అనుకొని ఉంటారు.గత పాలకుల మాదిరిగా ఎడతెగని యుద్ధాలు చేయనని, ఎవరి ప్రయోజనాలకోసమో అమెరికా సైన్యాన్ని, అమెరికన్ల కష్టార్జితాన్ని బలిపెట్టనని హామీ ఇచ్చి మరీ అధికారంలోకి వచ్చారు ట్రంప్. నోబెల్ పీస్ ప్రైజ్‌కు తనను మించిన అర్హులెవరూ లేరంటూ అది తనకు రానందుకు కూడా ఆగ్రహించారు, అలిగారు. ఇరాన్‌తో ఆయన యుద్ధం యావత్ ప్రపంచాన్ని తీవ్ర కష్టనష్టాల్లోకి నెట్టింది. 2018లో బరాక్ ఒబామా హయాంలో ఇరాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దుచేసిన ఆయన, గత ఏడాది జూన్‌లో ఇరాన్ మీద ఇజ్రాయెల్‌తో కలిసి తానూ బాంబులేశారు. ఆ దెబ్బతో ఇరాన్ అణుకార్యక్రమాన్ని సమూలంగా నాశనం చేశానని గొప్పలు చెప్పుకొని, ఎనిమిదినెలలు కూడా తిరక్కుండా మళ్ళీ అదే అణు కార్యక్రమం పేరిట యుద్ధం ప్రకటించారు. హోర్ముజ్ జలసంధిని మూసివేసిన ఇరాన్ ఇంధనధరలు పెరిగేట్టు చేసి ట్రంప్ కాళ్ళకింద సెగరాజేయడంతో ఎన్నికల్లో ఓడిన ఆయన ఇప్పుడు వెనకడుగువేయాల్సి వచ్చింది. యుద్ధం, ఒప్పందం రెండూ అక్కరలేదన్న ఈ వైఖరి సరైనది కాదు. యుద్ధం ఆపేయాలని ఆయన నిజంగానే అనుకుంటున్నపక్షంలో దౌత్యం ద్వారా మాత్రమే దానిని ముగించాలి. అందుకు ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవాలి. అయితే, అందుకు తాను యుద్ధంలో ఓడిపోయానని ఒప్పుకోవాల్సి వస్తుంది కనుక, ఇరాన్ తనకు తానుగా కూలిపోతుందనీ, తాను అమలుచేస్తున్న దిగ్బంధంతో దారికి వస్తుందని ఆయన చెప్పుకుంటున్నారు. ఇంత సుదీర్ఘయుద్ధం తరువాత కూడా ఇరాన్ దిగిరాలేదు, తన డిమాండ్లను సడలించలేదు. మాట నిలకడ లేనితనానికి మారుపేరైన ట్రంప్ ఎంతకాలం ఈ మాటమీద నిలబడతారో చూడాలి.

# ఏపీకి జంట తుపాన్ల వేళ కర్ణాటక పెద్ద మనసు

**మొదటిపేజీ తరువాయి -** హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు బుధవారం ఆయన అధికారిక లేఖ రాశారు. విపత్తు వేళ పొరుగు రాష్ట్రం చూపిన చొరవ, తక్షణ స్పందనను ఆయన లేఖలో ప్రత్యేకంగా ప్రశంసించారు.జంట తుపాన్ల తీవ్రతకు ఏపీలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిని సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. సంక్షోభ సమయంలో కర్ణాటక ప్రభుత్వం వెంటనే స్పందించి 68 బృందాలుగా 592 మంది విద్యుత్ సిబ్బందిని ఆంధ్రప్రదేశ్‌కు పంపించింది. స్థానిక సిబ్బందితో కలిసి ప్రతికూల పరిస్థితుల్లో పనిచేసిన కర్ణాటక బృందాలు విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించాయని చంద్రబాబు కొనియాడారు.ఏపీ సీపీడీసీఎల్ పరిధిలోనే తుపాన్ల



విధ్వంసం తీవ్రస్థాయిలో కనిపించింది. 'అర్నబ్' తుపాను కారణంగా 1,333 గ్రామాలు, 'మురసు' దాటికి 1,825 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే అర్నబ్ ప్రభావంతో 1,852 స్తంభాలు, మురసు ప్రభావంతో ఏకంగా 7,850 స్తంభాలు విరిగిపడటంతో విద్యుత్ వ్యవస్థకు పెను నష్టం వాటిల్లింది. ఏపీ సీపీడీసీఎల్ పరిధిలో అర్నబ్ తర్వాత 165 బృందాల్లో 1,580 మంది, మురసు తర్వాత 390 బృందాల్లో 3,292 మంది స్థానిక సిబ్బంది రంగంలోకి దిగగా, కర్ణాటక నుంచి వచ్చిన బృందాలు వారికి అదనపు బలాన్ని చేకూర్చాయని సీఎం వివరించారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అందించుకునే ఇలాంటి పరస్పర సహకారం ఇరు రాష్ట్రాల మైత్రిని మరింత పటిష్టం చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కర్ణాటకకు ఎటువంటి విపత్తులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా సిబ్బంది, యంత్ర పరికరాలు, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని లేఖలో హామీ ఇచ్చారు.

## కశ్మీర్‌లో భద్రతా దళాల భారీ విజయం

**మొదటిపేజీ తరువాయి -** ఎదురుకాల్పులు జరిపి అతడిని అక్కడికక్కడే మట్టుబెట్టారు. ఈ ఆపరేషన్‌లో మసీదుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా బలగాలు అత్యంత సంయమనం పాటించాయి. కశ్మీర్ లోయలో మిగిలి ఉన్న ఏకైక క్రియాశీల స్థానిక ఉగ్రవాది అతడేనని భద్రతా వర్గాలు తెలిపాయి.సరిగ్గా



లష్కరే తొయిబాలో చేరిన ఏడాదికే లతీఫ్ భట్ అంతం కావడం గమనార్హం. 2025 నవంబర్ 18న ఉగ్రవాద బాట పట్టిన అతడు.. సరిగ్గా ఏడాది తర్వాత బలగాల చేతిలో హతమయ్యాడు. దక్షిణ కశ్మీర్‌లో లష్కర్ స్థానిక కమాండర్‌గా ఉంటూ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్), కశ్మీర్ రివల్యూషనరీ ఆర్మీ (కేఆర్ఏ) సంస్థలతో సంబంధాలు కొనసాగించాడు. ఉగ్రవాదంలోకి రాకముందు అతడు వడ్రంగిగా పనిచేశాడు. భూన్‌లో 8వ తరగతి, అమ్ముజీలో 12వ తరగతి చదివి.. కుల్గాం ప్రభుత్వ కళాశాలలో డిగ్రీలో చేరి మధ్యలోనే మానేశాడు.దక్షిణ కశ్మీర్‌లో పలు దాడులకు ఇతడే ప్రధాన సూత్రధారి. జులై 22న అనంత్‌నాగ్‌లో ఓ పోలీస్ అధికారి హత్య, ఆగస్టు 1న కుల్గాంలో ఇద్దరు వలస కార్మికుల హత్యల్లో ఇతడి ప్రమేయం ఉంది. నవంబర్ 11న కుల్గాంలో సీఆర్‌పీఎఫ్ చెక్‌పోస్టుపై దాడి చేసి ముగ్గురు జవాన్లను గాయపరిచాడు. ఈ దాడికి ముందు రెక్కీ నిర్వహించిన దృశ్యాలు సీసీటీవీల్లో నమోదయ్యాయి. గత ఐదారు నెలలుగా ఇతడికి ఆశ్రయం, లాజిస్టిక్స్ సమకూర్చిన స్థానిక సహచరుడు ఉమర్ నిసార్ దార్‌ను నవంబర్ 16న జరిగిన ఎన్‌కౌంటర్‌లో సైన్యం హతమార్చింది. అప్పుడు లతీఫ్ తప్పించుకున్నాడు.చివరకు పక్కా సమాచారంతో చేపట్టిన ఆపరేషన్‌లో అతడిని భద్రతా దళాలు అంతమొందించాయి. పాకిస్తాన్‌లోని ఇతడి హ్యాండ్లర్లు, ఆయుధాలు సమకూర్చిన నెట్‌వర్క్‌పై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కోళ్లలో బర్డ్‌ఫ్లూ నివారణకు తొలి స్వదేశీ టీకా రెడీ!


**మొదటిపేజీ తరువాయి -** భోపాల్‌లోని ఐసీఏఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ (ఐసీఏఆర్-నిహ్సాడ్) శాస్త్రవేత్తలు ఈ ఇన్యాక్టివేటెడ్ టీకాను పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేశారు. ప్రస్తుతం మన దేశంలో చెలరేగుతున్న క్లేడ్ 2.3.2.1ఎ రకం హెచ్5ఎన్1 వైరస్‌పై సమర్థవంతంగా పనిచేసే తొలి స్వదేశీ టీకా ఇదే కావడం విశేషం.కోళ్ల పరిశ్రమను కుదిపేసే హైలీ పాథోజెనిక్ ఏవియన్ ఇన్ఫ్లుయెంజా (బర్డ్‌ఫ్లూ) బారిన పడ్డ పక్షుల్లో దాదాపు 100 శాతం మరణాలు సంభవిస్తాయి. వ్యాధి విస్తరణను అడ్డుకునేందుకు వేలాది కోళ్లను చంపాల్సి రావడంతో పౌల్ట్రీ రైతులకు తీరని నష్టం వాటిల్లుతోంది. 2006లో భారత్‌లో ఈ వ్యాధి తొలిసారి వెలుగుచూసిన నాటి నుంచి ఇప్పటివరకు హెచ్5ఎన్1, హెచ్5ఎన్8 రకాలకు సంబంధించి 500 కంటే ఎక్కువ వ్యాప్తి ఘటనలు నమోదయ్యాయి. 2006 నాటి వ్యాప్తి వల్ల దేశంలో రూ.2,200 నుంచి రూ.3,000 కోట్ల మేర ప్రత్యక్ష, పరోక్ష నష్టం వాటిల్లింది. ఈ మహమ్మారి అదుపు తప్పితే దేశ జీడీపీ వృద్ధి రేటు 1.5 శాతం పడిపోయే ప్రమాదంతో పాటు 20 శాతానికి పైగా పౌల్ట్రీ రంగం ప్రమాదంలో పడుతుందని అంచనా.ఇది కేవలం కోళ్లకే పరిమితం కాకుండా ప్రజారోగ్యానికి కూడా పెను ముప్పుగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) లెక్కల ప్రకారం 2003 నుంచి ఇప్పటివరకు 25 దేశాల్లో 1,003 మానవ హెచ్5ఎన్1 కేసులు నమోదు కాగా, అందులో 479 మంది ప్రాణాలు కోల్పోయారు. భారత్‌లో నమోదయ్యే కేసుల్లో అత్యధికం క్లేడ్ 2.3.2.1ఎ రకం వల్లే వస్తున్నట్లు అధ్యయనాలు తేల్చాయి. ఇటీవల ఈ స్ట్రెయిన్ ఇతర జంతువులు, క్షీరదాలకు సైతం సోకుతుండటంతో పాటు ముగ్గురు మనుషుల్లోనూ కనిపించింది. ఇప్పటివరకు ఈ రకానికి మార్కెట్లో ప్రత్యేక వాణిజ్య టీకా అందుబాటులో లేదు. నిహ్సాడ్ శాస్త్రవేత్తలు రూపొందించిన ఈ సరికొత్త వ్యాక్సిన్ రాకతో పౌల్ట్రీ రంగానికి భారీ ఊరట లభించనుంది.

# ఆయుష్మాన్ భారత్ ప్యాకేజీలను 112కు పెంచాలని యోచన!

**మొదటిపేజీ తరువాయి -** ప్రస్తుతమున్న 23 నుంచి 112కు పెంచాలని ప్రతిపాదించినట్లు నేషనల్ హెల్త్ అథారిటీ వర్గాలు తెలిపాయి. ఈ ప్రతిపాదిత విస్తరణ ప్రధానంగా సాధారణ అనారోగ్య సమస్యలు, సర్జరీలపై దృష్టి సారించనుందని వెల్లడించాయి. ఈ అనారోగ్య సమస్యలకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, ముఖ్యంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, సబ్ డివిజనల్ ఆస్పత్రుల్లో సమర్థవంతంగా చికిత్స అందించవచ్చని పేర్కొన్నాయి.ఆరోగ్య సంరక్షణ సేవలను లబ్ధిదారులకు మరింత చేరువ చేయడం, ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయడం కోసం ఆరోగ్య ప్రయోజన ప్యాకేజీల సంఖ్యను ప్రస్తుత మున్న 23 నుంచి 112కు పెంచాలని కేంద్రం యోచిస్తున్నట్లు నేషనల్ హెల్త్ అథారిటీ వర్గాలు స్పష్టం చేశాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో ఇప్పటికే అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, పరికరాలు, శిక్షణ పొందిన వైద్య సిబ్బందితోనే వీటిలో చాలా చికిత్సలను అందించవచ్చని వెల్లడించాయి. రోగులకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఈ ప్రతిపాదన ప్రభుత్వ ఆరోగ్య సంస్థల బలోపేతానికి కూడా ఊతమిస్తుందని పేర్కొన్నాయి. ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు నగదు రహిత చికిత్స అందించినందుకు ప్రభుత్వ ఆస్పత్రులకు రీయింబర్స్‌మెంట్ లభిస్తుందని వెల్లడించాయి. ఈ నిధులను ఆస్పత్రిలో మౌలిక సదుపాయాల బలోపేతానికి, వైద్య పరికరాల కొనుగోలుకు, మందులు, వినియోగ వస్తువుల లభ్యతను నిర్ధరించడానికి, నిర్వహణ ఖర్చులను భరించడానికి, అదనపు ఆరోగ్య నిపుణులను నియమించుకోవడానికి వినియోగించుకోవచ్చని చెప్పాయి."తమ ఇళ్లకు సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో సమర్థవంతంగా అందించగలిగే చికిత్సల కోసం రోగులు సుదూర ప్రాంతాలకు ప్రయాణించాల్సిన అవసరం లేకుండా చూడటమే దీని ప్రధాన ఉద్దేశం. అదే సమయంలో ఈ సదుపాయాలను ఎక్కువగా ఉపయోగించుకోవడం వల్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం కావడంతో పాటు సేవల నాణ్యత కూడా మెరుగుపడుతుంది. వైద్య, శస్త్రచికిత్సలకు సంబంధించి నేషనల్ హెల్త్ అథారిటీ అదనంగా 89 ప్యాకేజీలను గుర్తించింది. దీంతో ప్రతిపాదిత ప్యాకేజీల సంఖ్య 112కు చేరింది. ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ సంస్థల ప్రస్తుత క్లినికల్ సామర్థ్యాల పరిధిలో నిర్వహించగల వైద్య చికిత్సలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం. అయితే దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండటం ముఖ్యం. ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. దూర ప్రాంతాల్లోని ఆస్పత్రు లకు వెళ్లాల్సిన అవసరం తగ్గడం వల్ల ప్రయాణ ఖర్చులు తగ్గుతాయి. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఇప్పటికే పెట్టిన పెట్టుబడులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఎక్కువ మంది రోగులకు సేవలు అందించేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని క్రమంగా పెంచడమే ఈ చొరవ ఉద్దేశ్యం" అని నేషలన్ హెల్త్ అథారిటీ వర్గాలు పేర్కొన్నాయి.

# ఎస్బీఐ ఖాతాదారులకు అలర్ట్

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఖాతాదారులకు ముఖ్య గమనిక. సిస్టమ్ నిర్వహణ (షెడ్యూల్డ్ మెయింటెనెన్స్) పనుల కారణంగా నేడు తెల్లవారుజామున ఎస్బీఐ యూపీఐ సేవలు తాత్కాలికంగా నిలిచిపోనున్నాయి.బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం,నేడు తెల్లవారుజామున 1:15 గంటల నుంచి 2:00 గంటల వరకు దాదాపు 45 నిమిషాల పాటు యూపీఐ సేవలు అందుబాటులో ఉండవు. ఒకవేళ మెయింటెనెన్స్ పనులు నిర్దిష్ట సమయం కంటే ముందే పూర్తయితే, సేవలు అంతకంటే ముందే పునరుద్ధరించబడతాయి.ఈ 45 నిమిషాల వ్యవధిలో ఎస్బీఐ ఖాతాలతో లింక్ అయి ఉన్న సాధారణ యూపీఐ లావాదేవీలు నిలిచిపోతాయి. ముఖ్యంగా గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి థర్డ్ పార్టీ యూపీఐ యాప్‌ల ద్వారా ఎస్బీఐ ఖాతా నుంచి నగదు పంపడం లేదా స్వీకరించడం సాధ్యం కాదు.అయితే, వినియోగదారులకు పూర్తిగా ఇబ్బంది కలగకుండా యూపీఐ లైట్ సేవలు మాత్రం యథావిధిగా పనిచేస్తాయని బ్యాంక్ స్పష్టం చేసింది. అత్యవసర లేదా చిన్న మొత్తాల చెల్లింపుల కోసం ఖాతాదారులు ముందుగానే యూపీఐ లైట్‌ను యాక్టివేట్ చేసుకుని, అందులో నగదును లోడ్ చేసుకోవాలని ఎస్బీఐ అధికారులు సూచించారు.ఈ అంశంపై ఎస్బీఐ అధికారిక ప్రకటన విడుదల చేస్తూ, "షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ పనుల కారణంగా 19.11.2026న తెల్లవారుజామున 01:15 గంటల నుంచి 02:00 గంటల వరకు ఎస్బీఐ యూపీఐ సేవలు తాత్కాలికంగా అందుబాటులో ఉండవు. అయితే, ఈ పనులు షెడ్యూల్ కంటే ముందే పూర్తయ్యే అవకాశం కూడా ఉంది. అంతరాయం లేని సేవల కోసం ఖాతాదారులు యూపీఐ లైట్ సేవలను వినియోగించుకోవచ్చు. వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నాం" అని పేర్కొంది.కాబట్టి, ఆ సమయంలో ఆన్‌లైన్ పేమెంట్లు చేయాలనుకునే వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని లేదా యూపీఐ లైట్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని బ్యాంక్ కోరింది.



# తీరం వైపు దూసుకొస్తున్న అక్వాన్ తుపాన్

**రాష్ట్రంలో ఈ జిల్లాలకు భారీ వర్షసూచన**

**రాష్ట్రంపై అక్వాన్ తుపాన్ ప్రభావం పెద్దగా ఉండదని వాతావరణ శాఖ అధికారి తెలిపారు**

**కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మాత్రం భారీ వర్షసూచన ఉందన్నారు**

అక్వాన్ తుపాన్ ప్రభావం తెలంగాణపై పెద్దగా ప్రభావం చూపదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రమే భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. మిగతా జిల్లాల్లో మేఘావృతమైన ఆకాశంతో పాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలోకి తేమ అధికంగా ప్రవేశిస్తుందని దీంతో రాష్ట్రంలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావుతో ముఖాముఖిలో వివరించారు.తీవ్ర తుపాను అక్వాన్ ప్రస్తుతం పశ్చిమ బంగాళాఖాతంలో చెన్నైకి తూర్పు దిశలో 570 కిలోమీటర్లు, విశాఖపట్నానికి దక్షిణా ఆగ్నేయంగా ఒక 580 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. ఇది చాలా మెల్లగా కదులుతోంది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం ఈ తుపాను 20వ తేదీన మధ్యాహ్నంలోగా మచిలీపట్నం నుంచి పూరీ మధ్యలో తీరాన్ని దాటే అవకాశం ఉంది. దీని ప్రభావం తెలంగాణపై చాలా తక్కువగా ఉండే అవకాశం ఉంది.తీరం దాటే రోజు తెలంగాణలో తూర్పున ఉండే జిల్లాలపైన ప్రభావం ఉండే అవకాశం ఉంది. ప్రధానంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు భారీ వర్షసూచన హెచ్చరికలు జారీ చేశాం. ఈ ప్రాంతంలో 7 నుంచి 12 సెంటిమీటర్ల వరకు వర్షపాతం అలాగే 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం కనిపిస్తుంది.తుపాను ప్రభావంతో రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఏమైనా తగ్గుముఖం పట్టాయా.గత నాలుగైదు రోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2, 3 డిగ్రీలు తగ్గాయి. కానీ సాధారణంగా కంటే ఇంకా 1,2 డిగ్రీలు ఎక్కువగానే ఉన్నాయి. తేమ




దగ్గరకు వస్తున్న కొద్దీ కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పశ్చిమంలో ఉన్న మెదక్, తూర్పులో ఉన్న ఆదిలాబాద్‌కు అధికంగా చలి తీవ్రత ఉంటుంది.ఈ తుపాను తర్వాత రాష్ట్రంలో ఇంకా వర్షాలు కురిసేందుకు ఏమైన అవకాశాలు ఉన్నాయావర్షాలకు పెద్దగా అవకాశం ఉండదు. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు స్థానికంగా పడే చిరుజల్లులు తప్ప పెద్దగా వర్షానికి అవకాశం ఉండదు. కనిష్ఠ ఉష్ణోగ్రతలు మెల్లగా తగ్గుతాయి. ఎల్‌నినో ప్రభావం వల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగానే ఉన్నాయి. ఇవి అలాగే కొనసాగే అవకాశం ఉంది.మరోవైపు మురసు తుపాను సృష్టించిన బీభత్సంతో తీవ్రంగా నష్ట పోయిన ఖమ్మం ఉమ్మడి జిల్లా రైతాంగం, అక్వాన్ తుపాను హెచ్చరికలతో ఆందోళన చెందుతున్నారు. తుపానును ఎదుర్కొనేందుకు ఖమ్మం, కొత్తగూడెం జిల్లా అధికారులు అప్రమత్తమైయ్యారు. జిల్లా హెడ్ క్వార్టర్స్ వీడి వెళ్ల రాదని సెలువలు రద్దు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లు ఆదేశించారు.కల్వర్టులు నీట మునిగినా, రహదారులపై వరద నీరు ప్రవహిస్తున్నా, వెంటనే ఆయా మార్గాల్లో రాకపోకలు నిలిపివేయాలని, పోలీసులు, స్థానిక తహశీల్దార్లు, ఎంపీడీవోలు పూర్తి స్థాయిలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో పరిస్థితిని సమీక్షించాలని కలెక్టర్లు అదేశించారు. గాలులకు చెట్ల కొమ్మలు విరిగిపడితే తక్షణమే తొలగించాలని, మత్స్యకారులెవరూ చెరువుల్లో వాగుల్లో చేపలవేటకు వెళ్లరాదని సూచించారు. అవసరమైన చోట ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని కలెక్టర్లు నిర్దేశించారు.

## ఈసారి కూడా అదే సమన్వయం ఉండాలి

**మొదటిపేజీ తరువాయి -** వేసుకుని తీర్పు ఇచ్చారని గుర్తుచేసిన ఆయన, ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి ఈ పంచాయతీ ఎన్నికలను వేదికగా చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరిస్తూ.. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి ఇంటి అవసరాలను, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, భారీ పెట్టుబడుల ద్వారా పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ--ఉపాధి అవకాశాలు, రోడ్ల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి వంటి అంశాల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు.ఇదే సమయంలో ప్రత్యర్థి పార్టీ విధానాలపై సీఎం చంద్రబాబు విమర్శలు గుప్పించారు. ప్రత్యర్థి పార్టీ అనుసరిస్తున్న రాజకీయ ఎత్తుగడలు, వివాదాస్పద వైఖరిని ప్రజలకు వివరించి అప్రమత్తం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎన్నికల్లో ప్రతి ఓటూ ఎంతో కీలకమని, కూటమి కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలవాలని చెప్పారు. భవిష్యత్తులో రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపై నడవాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## ప్రజల ప్రాణాలే తొలి ప్రాధాన్యత అన్న అనిత

**మొదటిపేజీ తరువాయి -** ఉందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని, కొన్ని సమయాల్లో గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వివరించారు.ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సహాయక చర్యల కోసం 13 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు స్థానిక అగ్నిమాపక సిబ్బందిని క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రజల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత అని... ప్రజలకు పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. ప్రజలు సోషల్ మీడియా వదంతులను నమ్మవద్దని, సమాచారం కోసం విపత్తు నిర్వహణ హెల్ప్‌లైన్ నంబర్ 1070 లేదా టోల్ ఫ్రీ నంబర్ 18004250101 ద్వారా సంప్రదించాలని ప్రభుత్వం సూచించింది.

## ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్ ఎందుకు మౌనంగా ఉంది

**మొదటిపేజీ తరువాయి -** ప్రభుత్వం ప్రభుత్వం ఎందుకు నిమ్మకు నీ

## ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

**ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి జిల్లా నవంబర్ 18(తొలి వార్త)** మణుగూరు పట్టణంలోని ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, పినపాక నియోజకవర్గ సెక్రటరీ సారెడ్డి పుల్లారెడ్డి, టౌన్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆటో డ్రైవర్ల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## సొసైటీ ద్వారా రైతుల నుండి
## ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధం

**పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల**



**భద్రాద్రి జిల్లా నవంబర్ 18(తొలి వార్త)** పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతుల నుండి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని సొసైటీ చైర్మన్, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో బుధవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మండలంలోని ప్రభాత్ నగర్ (రెడ్డిగూడెం), కారేగట్టు, సోనులగూడెం, పాల్వంచ పట్టణంలోని,పేటచెరువు(గుడిపాడు) లలో 5 కేంద్రాల్లో ధాన్యం,కొనుగోలు,చేయనున్నామన్నారు. కామన్ ధాన్యం (దొడ్డు రకం 2441 రూపాయలు, »A' గ్రేడ్ ధాన్యం 2461 రూపాయలకు ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు,చేయనున్నామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బిపిటి 5204 ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ సెగ్మెంట్, కె.ఎన్.ఎం 1638, వరంగల్ 44, కేఎన్ఎం 7715 రకాల ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్నదని కొత్వాల అన్నారు. పంట రుణాలు తీసుకున్న రైతులు వారు తీసుకున్న రుణములకు గడువులోపు 7 శాతం వడ్డీ చెల్లించి రెన్యువల్ చేయించుకోవాలని అన్నారు.ఆ విధంగా చెల్లించిన రైతులకు 3 శాతం కేంద్రం ద్వారా వడ్డీ రాయితీ వారి బ్యాంకు ఖాతాలలో జమవుతుందన్నారు. రైతులు వాయిదా మీరిన బకాయి దారులకు 13 శాతం వడ్డీ వర్తిస్తుందని చట్టపరమైన చర్యలు తీసుకుంటారని రబీ లో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తుందన్నారు. యూరియా, 20-0-13 ఎరువులు సొసైటీలో అందుబాటులో ఉన్నాయని రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుదగం రామ్మోహన్ రావు, కనగాల నారాయణరావు, సామా జనార్దన్ రెడ్డి, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, యర్రంశెట్టి మధు, సి.ఇ.ఓ జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఐదుగురు అల్లివేర్ల స్మగ్లర్లను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు



**భద్రాద్రి జిల్లా నవంబర్ 18(తొలి వార్త)** బూర్గంపాడు మండలం లోని కృష్ణ సాగర్ అడవి ప్రాంతంలో నుండి అల్లివేర్లు, ద్విచక్ర వాహనాలపై తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను వెంటాడి పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు స్మగ్లర్ల వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు,మూడు గడ్డపారలు, సుమారు 75 కిలోల అల్లివేర్లు స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు, అల్లివీర్లపై ప్రత్యేక చర్యలు చేపడుతున్న అరెస్టు అధికారులు. అలివేర్ల స్మగ్లర్ల పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు విలేకరులకు తెలిపారు.

## మానసిక వికలాంగుల సంస్థలో అన్నదానం, పండ్ల పంపిణీ

**కుమారుడు ఋషికేశ్ ఆరవ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు**





**వలిగొండ, నవంబర్ 18 (తొలి వార్త)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిసె రవి కుమారుడు గరిసె ఋషికేశ్ ఆరవ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం వలిగొండ మండలం టేకుల సోమారంలో ఉన్న సాధన మానసిక వికలాంగుల సంస్థలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలోని వారికి అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దివంగత ఋషికేశ్ జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మానసిక దివ్యాంగులకు ఆప్యాయతను, అండదండలను అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు మైసోల్ల ప్రవీణ్, బొమ్మగాని మహేష్ గౌడ్, గుండాల సాయి గౌడ్, మైసోల్ల సాయి, కందుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో అర్హులైన
## ఆసరా లబ్ధిదారులకు పింఛన్ పత్రాల పంపిణీ



**గట్టుప్పల్,నవంబర్ 18 (తొలివార్త):** గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన అర్హులైన ఆసరా లబ్ధిదారులకు బుదవారం మునుగోడు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చందా శ్రీలత వెంకటేశం పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను అందజేశారు.అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో పింఛన్ పథకాన్ని అమలు చేస్తోందని,పింఛన్లు వృద్ధులు,దివ్యాంగులు,ఇతర అర్హులైన వారికి ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదగోని శేఖర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి నేనావత్ శంకర్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు లెంకలపల్లి శంకరాచారి,ఉపాధ్యక్షుడు మాధగోని నరేష్ గౌడ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి,రెండో వార్డు సభ్యుడు లెంకలపల్లి రాఘవేంద్రచారి,యువజన నాయకులు అనిల్,రమేష్, వెంకటేష్,సుధాకర్,వెంకటరమణ,నాయకులు బ్రహ్మచారి,తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి నియోజకవర్గంలో 1,894 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు

**లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి, నవంబర్ 18 (తొలి వార్త)** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ పరిధిలో అర్హులైన పేదలకు ప్రభుత్వం నూతనంగా 1,894 చేయూత పింఛన్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని ఏకే ప్యాలెస్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. భువనగిరి మండల పరిధిలో 1,044 మందికి, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 850 మందికి కలిపి మొత్తం 1,894 మందికి నూతనంగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, నిరుపేదలకు చేయూత పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని పేర్కొన్నారు. గతంలో పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎదురుచూసిన అర్హులకు ప్రస్తుతం మంజూరు పత్రాలు అందడం సంతోషకరమన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం నూతన పింఛన్లు పొందిన లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి, చందుపట్ల సహకార సంఘాల అధ్యక్షులు పక్కిర్ కొండల్ రెడ్డి, జీలుగు సతీష్ పవన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల, పట్టణ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, కూర వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, సహనియామక సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పింఛన్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.







## 460 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు చెక్కులు పంపిణీ చేసిన

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం నవంబర్ 18 (తొలి వార్త)** వాజేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన పింఛన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 460 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల్లో నివసించే పేదలు,వృద్ధులు, దివ్యాంగులు,ఒంటరి మహిళలకు అండగా నిలుస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ,పింఛన్లు, అందించడం,అభినందనీయమని అన్నారు.అలాగే అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. పేదల కష్టాలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పిస్తోందని తెలిపారు.రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాలైన వాజేడు వంటి గ్రామాలకు సైతం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు, ప్రత్యేక,కృతజ్ఞతలు, తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.ప్రజా ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటు

**యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్**

**అశ్వాపురం నవంబర్ 18 (తొలి వార్త)** ఆనందపురం గ్రామపంచాయతీలో ఇటీవల పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పర్యటించిన సందర్భంగా ఆనందపురం గ్రామంలో,బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. అని గొల్లపల్లి నరేష్ కుమార్,పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో ఆనందపురం,గ్రామపంచాయతీకి మొత్తం 27 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 25 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, ఇద్దరు లబ్ధిదారులు మాత్రమే ఇప్పటివరకు నిర్మాణాలు,ప్రారంభించలేదు.బాధితురాలు ఎర్రం శ్రీదేవి తెలిపిన వివరాలు,ఆనందపురం గ్రామానికి చెందిన ఎర్రం శ్రీదేవికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఇందుకు సంబంధించిన మంజూరు ఉత్తర్వుల నంబర్ 1595/ బీడీ కేవో,ఇందిరమ్మ ఇల్లు /2025/8. అయితే ఇల్లు నిర్మించుకోవడానికి అవసరమైన 400 చదరపు అడుగుల స్థలం తనకు అందుబాటులో లేకపోవడంతో ఇప్పటివరకు ఇంటి నిర్మాణం చేపట్టలేకపోయానని ఆమె తెలిపినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసినప్పటికీ స్థలం లేక నిర్మాణం ప్రారంభించలేని పరిస్థితి ఏర్పడిందని బాధితురాలు వివరించారు.ఎర్రం కోటేష్ తెలిపిన వివరాలు బాధితురాలు ఎర్రం శ్రీదేవి సోదరుడు ఎర్రం కోటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాట్రాజ్ కొండలరావు, దేవనపోయిన మహేష్ తనను మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎదుట ఏడిస్తే డబ్బులు ఇస్తామని చెప్పారని, ఈ విషయాన్ని రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించినట్లు పేర్కొన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం పేదల సమస్యలను వాడుకోవడం సరికాదు ఒక లబ్ధిదారురాలికి స్థలం అందుబాటులో లేక ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసమని యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలి తప్ప, లబ్ధిదారుల సమస్యలను రాజకీయాలకు వాడుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదని.ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారు. అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బురదజల్లే ప్రయత్నాలను బీఆర్ఎస్ నాయకులు ఇకనైనా మానుకోవాలని సూచించారు, 9 సంవత్సరాల పరిపాలనలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పింఛన్లు ఇచ్చిన దాఖలాలు లేవని నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని, ప్రభుత్వం,పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని లేకపోతే ప్రజలు మళ్లీ రానున్న ఎన్నికలలో మీ బిఆర్ఎస్, పార్టీ, కి కర్రు కాల్చి వాత పెడతారని యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ హెచ్చరించారు.



## చౌటుప్పల్ పురపాలక సంఘం 13వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

**మురికివాడలో ఉన్న13వ వార్డు ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా..!**

**చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్, నవంబర్18 (తొలివార్త) :** చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా బుధవారం చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు.పాత బజారు ప్రాంతం కావడంతో పాటు మురికి బస్తీగా ఉన్న ఈ ప్రాంతంలో పూర్తి స్థాయి శానిటేషన్ పనులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు,కంప చెట్లను జేసీబీ ద్వారా తొలగించారు.అలాగే రోడ్లపై ఉన్న మట్టి కుప్పలను డోజర్ సహాయంతో చదును చేయగా,పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేశారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మొగదాల పావని రమేష్ గౌడ్ స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ తో కలిసి వార్డులోని పలు సమస్యలపై చర్చించి,తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ 13వ వార్డులో ప్రధానంగా శాశ్వత మోరీల నిర్మాణానికి అంచనా పనులు ప్రారంభించారని,మరికొద్ది నెలలలో పూర్తిస్థాయి నిర్మాణాలు చేసి,వార్డు అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్,వార్డ్ అధికారి కుమార్,బిల్ కలెక్టర్ బుచ్చి రాములు,జవాన్లు అంజయ్య,నరసింహ,వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,వాటర్ మెన్ లు, ఎలక్ట్రిషన్,పారిశుద్ధ్య కార్మికులు,మరియు కాలనీ నాయకులు చెవగొని వెంకటేశం,వర్కాల వెంకట్ కుమార్,తొర్పునూరి రవి,గుయ్యని జంగయ్య,మార్గం స్వామి,మార్గం మల్లయ్య,తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గుడిసెలో నివసించే వారికి శుభవార్త!

**46 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ఆర్డర్లు అందజేత!**


**మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ**

**పేదలందరికీ నిష్పక్షపాతంగా,పారదర్శకంగా పథకాలు అందిస్తాం:చైర్ పర్సన్**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పక్కా ఇళ్ల కల సాకారం**

**చౌటుప్పల్,నవంబర్ 18(తొలివార్త):** చౌటుప్పల్ పురపాలక సంఘంలో గుడిసెల్లో నివసించే నిరుపేద కుటుంబాలకు శుభవార్త.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ ఆర్డర్లను మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా 46 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డుల్లో నివసించే నిరుపేద కుటుంబాలకు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి పక్కా ఇల్లు కట్టుకునే అదృష్టం కలిగిందని అన్నారు.పట్టణంలో పేదలందరికీ నిష్పక్షపాతంగా,పారదర్శకంగా,రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వపరంగా అందే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందజేయడమే తన లక్ష్యమని తెలిపారు.ప్రతి కౌన్సిలర్,కో-ఆప్షన్ సభ్యుల సహకారంతో పేద ప్రజల కష్టాలను తీర్చడంతో పాటు,పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు.ప్రొసీడింగ్ ఆర్డర్లు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఎన్నో ఏళ్లుగా గుడిసెలో ఉంటున్న తమకు సొంత పక్కా ఇల్లు కట్టుకునే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పి, చైర్ పర్సన్ కు,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్,వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,కౌన్సిలర్లు పూదరి యాదయ్య,కొయ్యడ శేఖర్,పాక చిరంజీవి,బద్రి గాలయ్య,చింతల ఉమామహేశ్వరి సాయిలు,పిల్లలమర్రి మధుసూదన్,హన్ను మహమ్మద్,నాయకులు సురేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,దేప రాజు,బత్తుల విప్లవ కుమార్ గౌడ్, ఉడుగు రమేష్ గౌడ్,గడ్డం రాజరత్నం మరియు మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,ఆర్వో అంజయ్య,సీనియర్ అసిస్టెంట్ దీప,సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,హౌసింగ్ ఏఈ కళ్యాణి,వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు మరియు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# చౌటుప్పల్ అభివృద్ధికి పునాది వేసిన కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి

**జీవితం పేద ప్రజలకే అంకితం..**

**నాగులకుంట వద్ద స్తూపాన్ని ఆవిష్కరించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**జెండా ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు**

**చౌటుప్పల్ అభివృద్ధికి భూపాల్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదన్న నేతలు**

**చౌటుప్పల్,నవంబర్ 18(తొలివార్త):** భారత కమ్యూనిస్టు పార్టీ



(మార్క్సిస్టు) యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ కార్యదర్శి వర్గ



సభ్యులు,అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి స్తూపావిష్కరణ,ప్రథమ వర్ధంతి సభ బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడిపల్లి రోడ్డులో గల నాగులకుంట వద్ద ఘనంగా నిర్వహించారు.ముందుగా మాజీ కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం,ముఖ్య అతిథి సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ స్తూపాన్ని ఆవిష్కరించారు.సీపీఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ..కందాల రంగారెడ్డి నాయకత్వంలో పని చేసి,కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి భూపాల్ రెడ్డి అని కొనియాడారు.ఎంతో మందిని ఉద్యమ నిర్మాణానికి తయారు చేసి,చౌటుప్పల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకై,100 పడకల ఆసుపత్రి నిర్మాణానికై పోరాడిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.అదే సందర్భంలో చౌటుప్పల్ ప్రాంతంలోని ఫ్లోరైడ్ పీడిత సమస్యపై త్రాగునీటికై కృష్ణా జలాల కోసం,సాగునీరు లేక ఈ ప్రాంత రైతులు అవస్థలు పడుతుంటే తెప్పలచెరువు నుండి మల్కాపురం,కైతాపురం, ధర్మోజిగూడెం, లక్కారం చెరువులోకి నీళ్లను కాలువ ద్వారా నింపడం జరిగిందని తెలిపారు.మూసీ పిలాయిపల్లి కాలువ సాధనకై ప్రజలను,రైతులను పెద్ద ఎత్తున సమీకరించి సాధించిన ఘనత అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డికే



దక్కుతుందని అన్నారు.

**మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ..**

మునుగోడు డివిజన్ పార్టీ కార్యదర్శిగా,యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా,పార్టీకి, ప్రజలకు అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి సాధించిన వ్యక్తి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి అని కొనియాడారు.పార్టీ నిర్మాణ విస్తరణ కోసం విద్యార్థి,యువజన,మహిళా,కార్మిక,రైతు రంగాలను బలోపేతం చేసిన నాయకుడని అన్నారు.ఆర్టీసీ డ్రైవర్ గా జీవితాన్ని ప్రారంభించి, ఒకపక్క ఉద్యోగం చేసుకుంటూనే మరోపక్క ఉద్యమాలు చేస్తూ పార్టీ విస్తరణ కోసం పనిచేసిన నిస్వార్థమైన,నికార్సైన కమ్యూనిస్టు అని అన్నారు. ఈ సభలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,కొండమడుగు నరసింహ,కల్లూరి మల్లేశం,బూరుగు కృష్ణారెడ్డి,ఎండి పాషా,శ్రీనివాస చారి, గంగాదేవి సైదులు,అవ్వరు రామేశ్వరి,రాగిరి కిష్టయ్య,సిర్పంగి స్వామి, బండారు నరసింహ,దండా అరుణ్ కుమార్,గడ్డం వెంకటేష్,గోపగోని లక్ష్మణ్,బత్తుల జయమ్మ దాసు,ఆకుల ధర్మయ్య, ఉష్కగుల శ్రీనివాస్, ముత్యాలు, ఉష్కగుల రమేష్,బత్తుల శ్రీశైలం,అవ్వారి గోవర్ధన్,చింతల విప్లవ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం..!

**వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.50 లక్షల ఎల్ఓసీ చెక్కు అందజేత!**

**మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న కొంతం లక్ష్మారెడ్డికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో మంజూరు**

**సర్పంచ్ జువ్వి నర్సింహ్మ చేతుల మీదుగా చెక్కు పంపిణీ**

**చౌటుప్పల్,నవంబర్18(తొలివార్త):** నిరుపేదల పాలిట సీఎం సహాయ నిధి వరంలాంటిదని చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు.ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన కొంతం లక్ష్మారెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.50 లక్షల విలువైన ఎల్ఓసీ చెక్కును బుధవారం ఆయన అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన కొంతం లక్ష్మారెడ్డి గత కొంతకాలంగా మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ నడవలేక పోతున్నాడన్నారు.బాధితుడు తన అనారోగ్యం




విషయాన్ని తెలపడంతో,వెంటనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానన్నారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వైద్య ఖర్చులకు గాను ముందస్తుగా రూ.1.50 లక్షల విలువైన ఎల్ఓసీ చెక్కును మంజూరు చేశారన్నారు.ఎల్ఓసీ చెక్కు మంజూరు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.పేదవాడు అనారోగ్యంతో బాధపడుతుంటే ఆదుకోవడంలో సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు.గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బత్తుల శ్రీహరి,4వ వార్డు సభ్యుడు రాచకొండ భార్గవ్,మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య,మాజీ ఉప సర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊదరి శంకర్,ఐతరాజు లింగస్వామి,చెన్నోజు విజయ్ చారి మరియు గ్రామస్తులు గుర్రం రవీందర్,దాసరి భాగ్యమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం మా కుటుంబాన్ని బలి చేయడం తగదు

**బాధితురాలు ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఎర్రం శ్రీదేవి ఆవేదన**

**అశ్వాపురం నవంబర్ 18 (తొలి వార్త)** ఆనందపురం గ్రామపంచాయతీలో నాకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన మంజూరు ఉత్తర్వులు కూడా నాకు అందాయి. అయితే ఇల్లు నిర్మించుకోవడానికి అవసరమైన 400 చదరపు అడుగుల స్థలం లేకపోవడంతో ఇప్పటివరకు ఇంటి నిర్మాణం చేపట్టలేకపోయాను.ఈ విషయాన్ని కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం మా కుటుంబాన్ని ఉపయోగించుకోవడం బాధాకరం. నా కుటుంబ పరిస్థితులు, స్థలం సమస్య గురించి పూర్తిగా తెలుసుకోకుండా నా సమస్యను ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం సరికాదు.ఇటీవల మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆనందపురం



గ్రామానికి,చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూది రెడ్డి గోపిరెడ్డి ఇంటికి వచ్చిన సమయంలో ఆనందపురానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాట్రాజ్ కొండలరావు, దేవనపోయిన మహేష్, వారు ఇరువురు కలిసి, నా సోదరుడైన, ఎర్రం కోటేష్,ను ముందుపెట్టి, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎదుట.... ఏడిస్తే.... డబ్బులు ఇస్తామని చెప్పినట్లు నా సోదరుడు ద్వారా తెలిసింది.నా వ్యక్తిగత సమస్యను రాజకీయాలకు వాడుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్య ప్రచారాలు చేయడం బాధాకరం.నన్ను... నా... కుటుంబాన్ని... రాజకీయ లబ్ధి కోసం మమ్మల్ని వాడుకోవడం బలి చేయడం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సరైన పద్ధతి కాదు అని ఎర్రం శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి సొంత స్థలం, లేకపోవడం వలన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి నాకు సమస్య ఉందన్నదే వాస్తవం.... ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా రాజకీయ రాద్ధాంతం చేయడం మానుకోవాలని బాధితురాలు, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఎర్రం శ్రీదేవి సూచించారు.

# బాలల హక్కులకు భంగం కలిగించే ఉద్యోగులను శాశ్వతంగా తొలగించాలి

**పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**కొడారి వెంకటేష్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకుడు**

**నవంబర్ 18 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న బాలబాలికలకు తగిన రక్షణ, సంరక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తూ, వారి హక్కులకు భంగం కలిగించే ఉద్యోగులను విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకుడు కొడారి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల రక్షణ, సంరక్షణ బాధ్యతలు నిర్వర్తించాల్సిన కొందరు అధికారులు, ఉద్యోగులు తమ విధులను విస్మరిస్తూ, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పిల్లల సంక్షేమం కంటే వ్యక్తిగత ప్రయోజనాలు, ధనార్జనకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో విద్యార్థులపై వేధింపులు, ర్యాగింగ్ వంటి ఘటనలను అరికట్టేందుకు ప్రత్యేక నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో బాలల రక్షణ కోసం ఏర్పాటు చేసిన గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు కొన్ని గ్రామాల్లో మాత్రమే కొనసాగుతున్నాయని, ఉన్నచోట్ల కూడా ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని అన్నారు. ఈ కమిటీలను బలోపేతం చేసి నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం జిల్లాస్థాయిలో బాలల సహాయవాణి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, బాలల సంక్షేమ కమిటీ, బాల న్యాయ మండలి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు పనిచేస్తున్నాయని వివరించారు. రాష్ట్రస్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జాతీయస్థాయిలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కూడా ఉన్నాయని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు బాలికా అభివృద్ధి అధికారులు, గురుకుల పాఠశాలలకు ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా సమన్వయకర్తలు, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం నియమించిందని గుర్తుచేశారు. ఆయా అధికారులు విద్యార్థుల రక్షణ, సంరక్షణతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, శారీరక వ్యాయామం, క్రీడలు, మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు అవసరమైన కౌన్సెలింగ్ సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అయితే కొందరు అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బాలల హక్కులకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో బాలబాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**బాలల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి**

బాలల హక్కులకు భంగం కలిగినప్పుడు లేదా వేధింపులకు గురైనప్పుడు పిల్లలు, వారి తల్లిదండ్రులు 100, 1098, 112 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కొడారి వెంకటేష్ సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే ప్రత్యేక బాలల పోలీసు విభాగం సిబ్బంది బాధిత బాలలు ఉన్న ప్రదేశానికి వెళ్లి వారి నుంచి ఫిర్యాదు స్వీకరించి, చట్టప్రకారం కేసు నమోదు చేయాలని కోరారు. అనంతరం బాధిత బాలలను బాలల సంక్షేమ కమిటీ ముందు హాజరుపరచాలని తెలిపారు. బాలల సంక్షేమ కమిటీ నిర్ణయం మేరకు అవసరమైన పిల్లలకు బాలసదనంలో లేదా సఖీ కేంద్రంలో ఆశ్రయం కల్పించాలని సూచించారు. బాల న్యాయ మండలి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బాధిత బాలలకు అవసరమైన న్యాయ సహాయం అందించే అవకాశం ఉందని వివరించారు. బాలల హక్కుల పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో పిల్లలకు భద్రతతో కూడిన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలని కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.


# వలిగొండ మండలంలో 1,105 మందికి నూతన చేయూత పింఛన్లు


**లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**వలిగొండ, నవంబర్ 18 (తొలి వార్త)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో నూతనంగా 1,105 మందికి చేయూత పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా బుధవారం వలిగొండలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఆ బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వర్తిస్తోందని తెలిపారు. పింఛన్లు పొందేందుకు అర్హులైన వారు నాయకుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ అనేకమంది అర్హులకు పింఛన్లు అందించడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన









అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజల అవసరాలు, పేద కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, భువనగిరి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, వేములకొండ శ్రీ మత్స్యగిరి దేవస్థాన చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సండ్రాల బోడు ప్రాథమిక పాఠశాలను సందర్శించిన

**ఐటీడీఏ పీవో రాహుల్**



**భద్రాద్రి జిల్లా నవంబర్ 18 (తొలి వార్త)** అశ్వాపురం మండల పరిధిలోని సండ్రాల బోడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను, బుధవారం, ఐటీడీఏ పీవో రాహుల్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పాఠశాల వసతులు, మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో, మండల ఎంపీడీవో ముత్యాలరావు ఏపీఓ సీతారామయ్య గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం నాగమణి ఉప సర్పంచ్ కొండ్రు విజయ కుమారి పంచాయతీ సెక్రటరీ రమేష్ పాలకవర్గ సభ్యులు, మండల స్థాయి అధికారులు, ఏఈ హౌసింగ్ బోర్డు అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన చేనేత కార్మికులందరికీ చేయూత పింఛన్లు ఇవ్వాలి

**చండూరు చేనేత సహకార సంఘం డైరెక్టర్ ఏలె శ్రీనివాసులు**

**పింఛన్లు మంజూరు చేసేవరకు పోరాడుతాం..!**

**చేనేత పరిరక్షణ సేవాసమితి(సీపీఎస్)అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్**

**మున్సిపల్ కమిషనర్‌కు వినతి**

**చండూరు,నవంబర్18 (తొలివార్త):**





చండూరు మున్సిపాలిటీ పరిధిలో 32 మంది అర్హులను చేనేత చేయూత పింఛన్‌కు ఎంపిక చేయలేదని,వారితో పాటు ఇంకా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని చండూరు చేనేత సహకార సంఘం డైరెక్టర్ ఏలె శ్రీనివాసులు డిమాండ్ చేశారు.బుధవారం సీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్‌తో పాటు పలువురు చేనేత కార్మికులతో మున్సిపల్ కమిషనర్ మల్లేషం ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నత అధికారులు అర్హుల విషయంలో దృష్టి సారించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై స్థానికి ఎమ్మెల్యే కోమటి రాజ్‌గోపాల్‌రెడ్డితో పాటు ఉన్నత అధికారులను కలుస్తామని తెలిపారు.

**అర్హులైన వారందరికీ పింఛన్లు వచ్చే వరకు సీపీఎస్ పోరాడుతుంది**

**రాపోలు ప్రభాకర్, సీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,చండూరు**

చండూరు మున్సిపాలిటీతో పాటు మునుగోడు నియోజకవర్గంలోని అర్హులైన చేనేత కార్మికులందరికీ చేయూత పింఛన్లు మంజూరు చేసే వరకు చేనేత పరిరక్షణ సేవా సమితి(సీపీఎస్) పోరాడుతుంది.రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల పింఛన్ల విషయంలో అన్యాయం జరిగింది.దీనిపైన అంచలంచెలుగా ఉద్యమిస్తాం.రానున్న రోజుల్లో చేనేత వృత్తిని పరిరక్షించడానికి పేద కార్మికులను అన్ని విధాల ఆదుకోవటానికి సీపీఎస్‌ను మరింత బలోపేతం చేయనున్నాం.నియోజకవర్గంలో ఎక్కడైతే కార్మికులు ఉంటారో అక్కడ సీపీఎస్ కమిటీ ఏర్పాటు అవుతుంది.మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో చెరుపల్లి రాము,గుండు సంతోష్,గంజి పాపయ్య,గడ్డం శేఖర్,రుద్ర స్వామి,గంజి అశోక్,జల్ల దశరథ,చెరుపల్లి శ్రీను,వర్కాల యాదగిరి,తదితరులు న్నారు.

## అంతంపేట కాంగ్రెస్ గ్రామ

## శాఖ అధ్యక్షుడిగా శంకరాచారి ఏకగ్రీవ ఎన్నిక

**ఉపాధ్యక్షులుగా తులసిరామ్,నరేష్ ఎన్నిక**

**గట్టుప్పల్,నవంబర్ 18(తొలివార్త):**



గట్టుప్పల మండలం అంతంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా లెంకలపల్లి శంకరాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ నేనావత్ శంకర్ నాయక్,గ్రామ సర్పంచ్ చందా శ్రీలత వెంకటేశం ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా జాటోత్ తులసిరామ్,మాధగోని నరేష్‌లను ఎంపిక చేశారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శంకరాచారి,ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆశయాలు,సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,యువ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యకు స్పందన.. దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో చిన్నారులకు**

**టీకాల పంపిణీ ప్రారంభం.భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 18, తొలి వార్త ప్రతి నిధి.** దుండిగల్ సర్కిల్ పరిధిలో వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది కొరత, కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆందోళనల కారణంగా చిన్నారులకు టీకాలు అందక తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల పత్రికా ముఖంగా ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ కథనానికి స్పందనగా ఈరోజు భౌరంపేట్ లో చిన్నారులకు టీకాలు అందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా పీహెచ్‌సీ కేంద్రాల్లో టీకాల కార్యక్రమం సక్రమంగా జరగకపోవడంతో చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను ప్రజల పక్షాన వెలుగులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే, టీకాల పంపిణీ ఒక్కరోజుకే పరిమితం కాకుండా దుండిగల్ సర్కిల్ పరిధిలోని అన్ని పీహెచ్‌సీలలో నిరంతరాయంగా కొనసాగించాలని, వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న సిబ్బంది కొరతను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 22న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన సిబ్బందిని ముందుగానే సమకూర్చాలని నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## సండ్రాల బోడు గ్రామంలో

## కల్వర్టు మరమ్మతు పనులను పరిశీలించిన

**పంచాయతీరాజ్ శాఖ అధికారులు**



**అశ్వాపురం నవంబర్ 18 (తొలి వార్త )** సండ్రాలబోడు గ్రామపంచాయతీ పరిధిలో తుర్రం బోడయ్య ఇంటి వద్ద చేపట్టిన కల్వర్టు మరమ్మతు, పనులను, బుధవారం పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ అధికారులు పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిని పరిశీలించి అవసరమైన సూచనలు,సంబంధిత కాంట్రాక్టర్,కు, సర్పంచ్ నాగమణి,కి వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం నాగమణి, ఉప సర్పంచ్ కొండ్రు విజయ కుమారి, పంచాయతీ సెక్రెటరీ రమేష్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేస్తోంది అని సర్పంచ్ తెల్లం నాగమణి పేర్కొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతనంగా మరో

## 6,685 మందికి పింఛన్ల మంజూరు ఘనంగా పంపిణీ కార్యక్రమం.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 18,తొలి వార్త ప్రతి నిధి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (కాంగ్రెస్) ఆధ్వర్యంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కేవీఆర్ గార్డెన్స్ (కొంపల్లి ) నందు అర్హులైన నిరుపేదలకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మరో 6,685 మందికి పింఛన్ల మంజూరు చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కొంపల్లిలోని కేవీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నూతన పింఛన్ల మంజూరుతో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు నియోజకవర్గ పరిధిలోని చింతల్ – 1,657, దుండిగల్ – 793, గాజులరామారం – 1,214, కొంపల్లి – 1,465, నిజాంపేట మున్సిపల్ పరిధిలో 520, కుత్బుల్లాపూర్ – 1,036, మందికి నూతనంగా పింఛన్ల మంజూరైనట్లు వెల్లడించారు. డిసెంబర్ నెల నుండి, 6,685 మంది లబ్ధిదారుల ఖాతాలకు పెన్షన్ అందనుంది.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ (ఐఏఎస్) , డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ లతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డీసీసీ కమిటీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, ఐ ఎన్ టి యూ సి, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మా నివాసానికి విచ్చేసి ఆత్మీయతను పంచుకున్న నాయకులు

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

## మరియు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 18,తొలి వార్త ప్రతి నిధి.** ఇటీవల జరిగిన మా నూతన గృహప్రవేశానికి కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈరోజు ప్రత్యేకంగా మా నివాసానికి విచ్చేసి మాతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉంది.అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కూడా విచ్చేసి మమ్మల్ని అభినందించడం సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా రేపు నిర్వహించనున్న చలో సిద్ధిపేట కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. వారి పిలుపు మేరకు ప్రతి ఒక్కరం భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. ఈ కార్యక్రమంలో కావలి గణేష్, మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, సాధు యాదవ్, పృథ్వీ, మహేష్, ప్రశాంత్, రెడ్డి కృష్ణ యాదవ్, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు. మా నివాసానికి విచ్చేసి ఆత్మీయతను పంచుకున్న నాయకులు, కార్యకర్తలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

## జిల్లాస్థాయిలో పరుగుల రాణి...

బూరం ప్రణతి



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 18 ( తొలివార్త )** బూర్గంపాడు మండలం లక్ష్మిపురం గ్రామ పంచాయతీ కి చెందిన బూరం శ్రీనివాసరావు అన్నయ్య బూరం వీరాస్వామి మనవరాలు రాము-రేణుక దంపతుల కుమార్తె బూరం ప్రణతి భద్రాచలం ఎమ్ జె పి బి సి వెలఫర్ కాలేజీ లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నది. నవంబర్ 14న జరిగినటువంటి ఉభయ ఖమ్మం జిల్లా స్థాయి పోటీలలో 100 మీటర్స్ , 400 మీటర్స్ , 800 మీటర్స్ , 1500 మీటర్స్ పరుగు పందెం లలో జిల్లా స్థాయి మొదటి బహుమతి సాధించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అఖిలభారత యాదవ సంఘం అభినందనలు తెలియజేస్తు ఇలాంటి మరెన్నో విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాం. లక్ష్మీపురం గ్రామ ప్రజలు కూడా అభినందనలు తెలియ జేసినారు.

## సారపాక లో పల్లె ప్రకృతి వనం...

అందాల వనం చేయటానికి ముందడుగు వేస్తున్న

సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 18 ( తొలివార్త )** బూర్గంపాడు మండల కేంద్రమైన ఎన్నో సంవత్సరాలుగా సారపాక శివారు ప్రాంతంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో మొక్కలతోపాటు పలువురు కోరిక మేరకు ఓపెన్ జిమ్, వాక్‌వే తో పాటు ఫెన్సింగ్ వేసి అందాలవనంగా తీర్చిదిద్దటానికి సంబంధిత అధికారులతో అంచనాలు వేయిస్తున్నారు. అధికారులు అందుకు సంబంధించిన ఎస్టిమేషన్ వేసిన కొద్ది రోజుల్లో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి సర్పంచ్ కిషోర్ నాయక్ ఉపసర్పంచ్ పాలకవర్గ సభ్యుల సహకారంతో పలు ప్రకృతి వనాన్ని సుందరీకరించడానికి శ్రీకారం చుట్టారు. సారపాకను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా చేయడానికి ప్రతిరోజు ప్రతి అడుగు అభివృద్ధి వైపు వేస్తూ ప్రజల ప్రశంసలు పొందుతున్న కిషోర్ శివరాం నాయక్ వారి పాలకవర్గ సభ్యులు.

## చేయూత పెన్షన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు నవంబర్ 18 (తొలి వార్త)** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల ఆశలు నెరవేరుతున్నాయి.. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే తమ ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోందని పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శ్రీ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు మండలంలో బుధవారం నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో సుమారు వెయ్యి మంది నూతన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల ఆశలు నెరవేరడంతో కార్యక్రమ ప్రాంగణం ఆనందోత్సాహాలతో సందడిగా మారింది.

### అర్హత ఉండి పెన్షన్ రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోండి

నూతన పెన్షన్లు మంజూరైనంత మాత్రాన ఇక పెన్షన్లు రావనే అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే సూచించారు. పేరులో చిన్నపాటి తప్పులు, ఆధార్ కార్డు సమర్పించకపోవడం లేదా ఇతర కారణాలతో అర్హత ఉన్నప్పటికీ పెన్షన్ రాని వారు నిరాశ చెందకుండా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తనకు, సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందజేస్తే అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. 50 మంది, 100 మంది, 200 మంది ఎవరైనా అర్హత ఉండి పెన్షన్ పొందలేకపోతే వారందరికీ పెన్షన్లు ఇప్పించే బాధ్యత ఎమ్మెల్యేగా తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. ఒక్క అర్హుడు కూడా సంక్షేమ ఫలాలకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

### మహిళలకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేటలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 19 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబంలో నమోదైన సభ్యుడు అనారోగ్యంతో మరణించినా, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయినా ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకొస్తోందని వివరించారు. ధనిక, పేద అనే తేడా లేకుండా అన్ని కుటుంబాలు దరఖాస్తు చేసుకోవచ్చని, కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఆ కుటుంబంలోని పిల్లలు అనాథలుగా మారకుండా ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అన్ని కుటుంబాలు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### మహిళల కోసం సంక్షేమ పథకాల అమలు

మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని గుర్తుచేశారు. ఈ పథకం ద్వారా మహిళలు శుభకార్యాలకు, దేవాలయాలకు, చదువుల కోసం ఇతర ప్రాంతాలకు ఉచితంగా ప్రయాణిస్తూ కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించుకుంటున్నారని తెలిపారు.మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పెన్షన్లు, సన్న బియ్యం వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వివరించారు.మణుగూరులో 10,450 కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లులు,మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 18,529 కుటుంబాలు ఉండగా, వాటిలో 10,450 కుటుంబాలకు ప్రతి నెలా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా జీరో బిల్లులు అందుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఒక్కో కుటుంబానికి నెలకు సుమారు రూ.500 విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని, ఏడాదికి రూ.6 వేల వరకు ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు. అదేవిధంగా సుమారు 10 వేల కుటుంబాలకు రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని, ఇప్పటివరకు మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.4 కోట్ల సబ్సిడీ లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు.





### 500 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ సాయం

ఆడబిడ్డల వివాహాలు పేద కుటుంబాలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఇప్పటివరకు మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో సుమారు 500 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

### 600 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం

అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు మణుగూరు ప్రాంతంలో సుమారు 600 మందికి ఆర్థిక సహాయం అందించామని ఎమ్మెల్యే వెల్లడించారు. అవసరమైన వారికి ఎల్ఓసీలు కూడా మంజూరు చేయించినట్లు తెలిపారు.గతంలో రూ.5 లక్షలుగా ఉన్న ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్దపెద్ద వైద్య చికిత్సలు అవసరమైనప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.2,550 కొత్త రేషన్ కార్డులు.. అందరికీ సన్న బియ్యం,మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో సుమారు 2,550 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాత రేషన్ కార్డులతో పాటు కొత్త రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించినట్లు చెప్పారు. పేద కుటుంబాలకు నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు. సన్న బియ్యం కొనుగోలు చేయడం పేద కుటుంబాలకు ఆర్థికంగా భారంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రేషన్ ద్వారా వాటిని అందించడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. మణుగూరు మండలానికి 832 ఇందిరమ్మ ఇళ్లు,ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పినపాక నియోజకవర్గానికి మొదటగా 3,500 ఇళ్లు మంజూరు కాగా, అవి సరిపోవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అదనంగా మరో వెయ్యి ఇళ్లు మంజూరు చేయించామని వివరించారు.దీంతో నియోజకవర్గంలో మొత్తం 4,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మణుగూరు మండలానికి మొదటి విడతలో 832 ఇళ్లు మంజూరయ్యాయని, లబ్ధిదారులు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. మొదటి విడతలో ఇళ్లు రాని వారు నిరాశ చెందవద్దని, రెండో విడతతో పాటు తదుపరి విడతల్లో కూడా అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

### మహిళా సంఘాలకు రూ.80 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు

మహిళలు ఆర్థికంగా బలోపేతమైతేనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని భావించి స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ఇప్పటివరకు రూ.80 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, రైస్ మిల్లులు, అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ వంటి బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తూ మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.

### మణుగూరు అభివృద్ధికి వందల కోట్ల నిధులు

మణుగూరు మండలంలోని 14 గ్రామపంచాయతీలు, మణుగూరు మున్సిపాలిటీలోని 20 వార్డులు, మొత్తం 55 గ్రామాల అభివృద్ధికి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.రహదారులు, సైడ్ డ్రెయిన్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, బీటీ రోడ్లు, పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, హెల్త్ సబ్ సెంటర్లు, సెంట్రల్ లైటింగ్, సంతల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. మణుగూరు మండలంలో ఏ సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తనను కలిసి దరఖాస్తులు అందజేయాలని, అభివృద్ధి విషయంలో ఎన్ని కోట్ల నిధులైనా తీసుకొచ్చి ప్రాంతాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

### లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు

పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీలో ఎవరూ ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. 14 గ్రామపంచాయతీలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సమన్వయంతో ప్రతి లబ్ధిదారునికి మంజూరు పత్రాలు అందించాలని సూచించారు.అదేవిధంగా మణుగూరు మున్సిపాలిటీలోని 20 వార్డులకు వార్డు అధికారులను నియమించి వార్డుల వారీగా పత్రాలు పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఎవరినీ ఖాళీ చేతులతో వెనక్కి పంపవద్దని, అవసరమైన మంచినీరు, అల్పాహార ఏర్పాట్లు చేయాలని, తోపులాటలు జరగకుండా ప్రశాంతంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

### అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల హాజరు

ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, 14 గ్రామపంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపాలిటీ వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా నూతనంగా చేయూత పెన్షన్లు మంజూరైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర వర్గాలకు చెందిన లబ్ధిదారులు, పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తమకు ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ వార్డుల వారీగా మంజూరు పత్రాల పంపిణీ చేపట్టారు. కార్యక్రమ ప్రాంగణం లబ్ధిదారుల సందడితో పండుగ వాతావరణాన్ని తలపించింది.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

ఎన్నో ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అక్కాచెల్లెళ్లకు నూతన చేయూత పెన్షన్లు మంజూరు కావడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సుమారు వెయ్యి మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తోందని, ప్రజల సహకారం, ఆశీస్సులతో పినపాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శ్రీ పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

## పరిశ్రమలు ఎవరి కోసం..? స్థానిక యువతకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వడం లేదు..?

**చౌటుప్పల్,నవంబర్ 18(తొలివార్త):** ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలకు ప్రత్యేక పారిశ్రామిక అభివృద్ధి ప్రణాళిక ప్రకటించాలని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.పరిశ్రమలకు ప్రభుత్వం భూములు, విద్యుత్,నీరు, రహదారులు ఇస్తూ పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తోందని,కానీ అదే ప్రాంతంలో చదువుకున్న స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ప్రశ్నించారు.ప్రతి ఏటా వేలాది మంది డిగ్రీ,పీజీ,ఐటీఐ, ఇంజనీరింగ్ పూర్తి చేసినా ఉద్యోగాలు లేక వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**మూడు జిల్లాలకు ప్రత్యేక విజన్ అవసరమని ఆయన సూచించారు:**

**ఖమ్మం:**

వ్యవసాయ ఆధారిత,ఫుడ్ ప్రాసెసింగ్,కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమలు



**వరంగల్:**

టెక్స్‌టైల్,గార్మెంట్స్, ఐటీ-కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ఉద్యోగాలు

**నల్గొండ:**

సిమెంట్,డెయిరీ,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల విస్తరణ

**ప్రభుత్వానికి ప్రధాన డిమాండ్లు:**

పరిశ్రమల సంఖ్య, పెట్టుబడులు,ఉద్యోగుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలి.స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించే చట్టబద్ధ విధానం తేవాలి.మూతపడిన పరిశ్రమలను పునరుద్ధరించి,యువతకు నైపుణ్య శిక్షణ,మహిళలకు ప్రత్యేక ఉపాధి కల్పించాలి.కాలుష్యం,కార్మిక భద్రత,కనీస వేతనాలపై కఠిన పర్యవేక్షణ చేయాలి. మా పోరాటం పరిశ్రమలకు వ్యతిరేకం కాదు.పరిశ్రమలు మన ప్రాంతంలో..ఉద్యోగాలు మన యువతకు.. సంపద మన జిల్లాలకు అని డాక్టర్ శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రజలకు

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియజేయండి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు పిలుపు



**భద్రాద్రి జిల్లా నవంబర్ 18 (తొలి వార్త)** అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓరుగంటి వీరయ్య భవన్ నందు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కరపత్రాన్ని ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ,ప్రజా ప్రతినిధులకు,నాయకులకు,కార్యకర్తలకు, మాజీ ప్రజా ప్రతినిధులకు విన్నపము,నవంబర్ 19 తేదీన ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి, ఇందిరమ్మ జీవిత బీమా, పథకం, తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సౌకర్యం కల్పించేందుకు, ప్రవేశపెడుతున్నందున నేడు సిద్దిపేటలో, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గార్లు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రకటించనున్నారు. నవంబర్ ది 20/11/2026 నుండి భీమా నమోదు కార్యక్రమం కొరకు ప్రజలను చైతన్య పరిచేందుకు, అశ్వాపురం మండలం,వ్యాప్తంగా, గ్రామపం చాయతీలోని గ్రామ గ్రామాన ఇంటింటికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కరపత్రాన్ని చేతికి ఇచ్చి పథకం యొక్క ప్రయోజనాన్ని ప్రజలకు తెలియజేయాలని, ప్రతి గ్రామపం చాయతీలలోనూ సర్పంచు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాలు యువకులు అనుబంధ సంఘాలు నాయకులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రజలకు వివరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు పిలుపునిచ్చారు.


## కర్నూలు ఆసుపత్రి నుంచి రాప్తాడు నిందితుడు

## హేమంత్ డిశ్చార్జ్.. భారీ బందోబస్తు మధ్య జైలుకు

రాప్తాడు పాఠశాలలో విద్యార్థినిపై దాడి కేసు నిందితుడు హేమంత్ జైలుకు తరలింపు

కర్నూలు జీజీహెచ్‌లో చికిత్స అనంతరం కోలుకోవడంతో వైద్యుల డిశ్చార్జ్

భారీ పోలీసు బందోబస్తు నడుమ అనంతపురం జిల్లా జైలుకు తరలించిన పోలీసులు




అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన కేసులో నిందితుడు హేమంత్‌ను పోలీసులు అనంతపురం జిల్లా జైలుకు తరలించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో చికిత్స పొందుతున్న అతడి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో వైద్యులు డిశ్చార్జ్ చేశారు. దీంతో పోలీసులు అతడిని తమ అదుపులోకి తీసుకుని, భారీ బందోబస్తు మధ్య అనంతపురం జిల్లా జైలుకు తరలించి జ్యుడీషియల్ రిమాండ్‌కు అప్పగించారు. కొన్ని రోజుల క్రితం పాఠశాల తరగతి గదిలోకి చొరబడిన హేమంత్... విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థికి కూడా గాయాలయ్యాయి. అనంతరం నిందితుడిని ఆత్మకూరు అటవీ ప్రాంతంలో పట్టుకునే క్రమంలో పోలీసులపై దాడికి యత్నించగా, ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన హేమంత్‌కు అనంతపురం ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్ కారణంగా కుడి కాలు తొలగించారు. అనంతరం ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడంతో పరిస్థితి విషమించి, నవంబర్ 13న మెరుగైన చికిత్స కోసం కర్నూలు జీజీహెచ్ కార్డియాలజ

# తెలంగాణలో పోలీసు పదోన్నతులకు లైన్ క్లియర్

**డీజీపీ సీవీ ఆనంద్ చొరవతో కీలక ముందడుగు**

**తెలంగాణ పోలీసు శాఖలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రమోషన్లకు లైన్ క్లియర్ అయింది**

**డీజీపీ సీవీ ఆనంద్ చొరవతో మార్గం సుగమమైంది**




తెలంగాణ పోలీస్‌శాఖలో సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పదోన్నతులకు (ప్రమోషన్లు) మార్గం సుగమమైంది. డీజీపీ సీవీ ఆనంద్ ప్రత్యేక చొరవతో ఇందుకు సంబంధించి కీలక ముందడుగు పడింది. కోర్టుల్లో కేసులకు స్వస్తి పలికే దిశగా అధికారులు ఏకాభిప్రాయానికి వచ్చారు. 1991, 1995, 1996 బ్యాచ్‌ల సివిల్ ఎస్సై (ప్రస్తుతం డీఎస్పీలు, అదనపు ఎస్పీలు)లతో మంగళవారం డీజీపీ సీవీ ఆనంద్ సమీక్ష నిర్వహించారు.సీనియారిటీకి సంబంధించిన వివాదాలు, రిజర్వేషన్ ఆఫ్ రోస్టర్ (ఆర్‌వోఆర్), ఖాళీలు, అర్హతలపై నెలకొన్న విభేధాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకొనేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. కోర్టుల్లో కేసులు, వివాదాల కారణంగా అర్హులైన అధికారులు పదోన్నతులు కోల్పోకూడదనే ఉద్దేశంతో ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నించారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.74 ప్రకారం ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాల్సి ఉండగా సీనియారిటీ జాబితాపై కొంతమంది అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో కమిటీ నివేదిక, ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలపై సమావేశంలో డీజీపీ సమీక్షించారు. రెండు దశల్లో పదోన్నతులు కల్పించాలని యోచిస్తున్నారు.మొదటి దశలో 54 మంది డీఎస్పీ/ఏసీపీ స్థాయి అధికారులకు అడీషనల్ ఎస్పీలు/అదనపు డీసీపీలుగా పదోన్నతులు కల్పించేందుకు పోస్టులు అందుబాటులో ఉన్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ వివరించారు. రెండోదశలో వచ్చే సంవత్సరం ఆగస్టు నాటికి మరో 34 పోస్టులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రతిపాదిత జాబితాల ప్రకారం ముందుకు వెళ్లేందుకు ఆయా బ్యాచ్‌లకు సంబంధించిన అధికారులు అంగీకరించారు.అలానే 12 నాన్‌కేడర్ ఎస్పీ పోస్టులపై న్యాయపరమైన వివాదాలేవీ లేనందువల్ల వాటిని తక్షణమే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. వీటితోపాటు ప్యానల్ ఇయర్‌లో మరో 10 నాన్‌కేడర్ ఎస్పీ పోస్టులు కేటాయించనున్నట్లు వివరించారు. సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరిన విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పోలీసు అధికారుల పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని డీజీపీ తెలిపారు. సమావేశంలో మహిళా భద్రత విభాగం డీజీ సౌమ్యమిశ్రా, హైదరాబాద్ సీపీ మహేశ్‌భగవత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.డీజీపీ సీవీ ఆనంద్ ఇప్పటికే పలుమార్లు 1995, 96 బ్యాచ్‌ల అధికారులతో సమావేశం నిర్వహించారు. వివాదం కొనసాగుతున్నంత కాలం పదోన్నతులు జరగకపోతే అందరికీ అన్యాయం జరుగుతుందని వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నం చేశారు. దీంతో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యగా పరిష్కారం లభించనుంది.

# జనవరి నుంచి నీటి సరఫరాపై ప్రభావం

**సమన్వయంతో సమస్యను ఎదుర్కొనేలా కొత్త ప్లాన్**

**వర్షాభావ పరిస్థితులతో హైదరాబాద్‌లో నీటికొరతపై జలమండలి, మూడు కార్పొరేషన్లు, భూగర్భజలశాఖ, హైడ్రా, పీసీబీ, సమాచార శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది**




ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో జనవరి నుంచి నగర నీటి సరఫరాపై తీవ్ర ప్రభావం పడనుండటంతో ప్రభుత్వం కొత్త ప్రణాళికను అమలు చేయడానికి శ్రీకారం చుట్టింది. జలమండలితోపాటు హైదరాబాద్ మహానగరంతో ముడిపడి ఉన్న కీలక శాఖలన్నింటికీ బాధ్యతలు అప్పగించింది. జలమండలి, మూడు మున్సిపల్ కార్పొరేషన్లు, భూగర్భ జలశాఖ, హైడ్రా, కాలుష్య నియంత్రణ మండలి, సమాచార శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని స్పష్టం చేసింది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ నేతృత్వంలో ఏర్పాటుచేసిన కంటెంజెన్సీ మానిటరింగ్ కమిటీకి జలమండలి ఎండీ అశోక్ రెడ్డి కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్, నీటిపారుదల, కార్యదర్శులు, క్యూర్ (హైదరాబాద్) పరిధిలో మూడు కార్పొరేషన్ల కమిషనర్లు, హెచ్‌ఎండీఏ, హైడ్రా కమిషనర్లు, భూగర్భ జలశాఖ, పీసీబీ డైరెక్టర్లు ఇందులో మెంబర్లుగా వ్యవహరించనున్నారు.నీటి సరఫరా సమన్వయం, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ మ్యాపింగ్, డిమాండ్‌ను నమోదు చేయడం, డిజిటల్ ప్లాట్‌ఫాంను నిర్వహించడం వంటివి చేస్తుంది. డైల్-ఎ-గ్రీన్ ట్యాంకర్ సేవలు, గ్రీన్ ట్యాంకర్ల ద్వారా నగరంలో వివిధ ప్రాంతాలకు ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటిని సరఫరా, ఎస్టీపీల నీటి నాణ్యతా ఫలితాలను వెల్లడిస్తుంది.పీపీపీ విధానంలో నడిచే ఎస్టీపీల నీటి నాణ్యత పర్యవేక్షించడం, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు, క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) చట్టం-2026 లోని సెక్షన్ 241, 242 మేరకు తనిఖీలు, ఇతర శాఖలకు ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో సహాయం అందించడం. నాలాలు, చెరువులు, వాటి రీఛార్జ్ జోన్లను ఆక్రమణలు, కాలుష్యం నుంచి సంరక్షించే బాధ్యతలను నిర్వహిస్తుంది.వాల్టా చట్టం-2002 ప్రకారం కొత్తగా బోర్ల అక్రమ తవ్వకాలు, భూగర్భ జలాల అక్రమంగా వినియోగం, వాడకాన్ని వంటి వాటిని నియంత్రించడం. క్యూర్ ప్రాంతంలో భూగర్భ జల మట్టాల విశ్లేషించి సమాచారం తీసుకోవడం. కొత్త బోర్లకు అనుమతి ఇవ్వడం.హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి నగరపాలక సంస్థలు, హెచ్‌ఎండీఏ వారి పరిధిలోని 100 ఎంఎల్‌డీల కంటే తక్కువ సామర్థ్యం గల ప్రైవేట్ ఎస్టీపీలను మానిటరింగ్ చేయడం. కొత్త భవన నిర్మాణ అనుమతుల్లో ఎస్టీపీల ఏర్పాటు, శుద్ధి చేసిన మురుగు నీటిని అవసరాలకు వినియోగించేలా నిబంధనలను అమలు చేయడం. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ఏర్పాటు చేయడం. వాటిపై అవగాహన కల్పించడం.100 ఎంఎల్‌డీ అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల ఎస్టీపీలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించడం. నాణ్యతా ప్రమాణాలను పక్కాగా నియంత్రించడం. చట్టపరంగా రెగ్యులేటరీ చర్యలు తీసుకోవడం.జలమండలితో కలిసి నీటి సంరక్షణ, నీటిభద్రత, గ్రీన్ ట్యాంకర్ల వినియోగంపై అవగాహన కల్పించడం. ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం. దీనికి అవసరమైనటువంటి సమాచారాన్ని చేరవేయడం.

# ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్

**రూ.1000 కోట్లతో పూర్తి చేసేందుకు గెయిల్ అంగీకారం**

**రాష్ట్రంలో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా ప్రాజెక్టు పట్టాలెక్కనుంది**

**ప్రాజెక్టుకు అయ్యే ఖర్చును భరించేందుకు గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్-గెయిల్ అంగీకరించింది.**





రాష్ట్రంలో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా ప్రాజెక్టు తిరిగి పట్టాలెక్కనుంది. ప్రాజెక్టుకు అయ్యే ఖర్చు సుమారు వేయి కోట్లను భరించేందుకు గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్-గెయిల్ అంగీకరించింది. కృష్ణా-గోదావరి బేసిన్‌లో గ్యాస్ వెలికి తీసి పైప్‌లైన్‌తో ఏపీ, ఒడిశాలోని పలు జిల్లాల్లో ఉన్న పరిశ్రమలు, అర్బన్ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లు, ప్రాంతీయ ఇంధన కేంద్రాలకు సరఫరా చేసేందుకు కేంద్రం ఈ ప్రాజెక్టు చేపట్టింది. ప్రధానమంత్రి ఊర్జ్ గంగా పైప్‌లైన్ కింద దీన్ని 2022లో అనుమతించింది. అప్పట్లో కుదిరిన ఒప్పందం ప్రకారం ప్రాజెక్టు వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలి.ఈ ప్రాజెక్టు కింద శ్రీకాకుళం-విశాఖ మధ్య పైప్‌లైన్ నిర్మించాలి. కానీ వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యంతో ప్రాజెక్టు అసంపూర్తిగా నిలిచిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంతో సంప్రదింపులు జరిపి, తిరిగి ప్రారంభించేలా చర్యలు చేపట్టింది. పైప్‌లైన్ ఏర్పాటుకు అవసరమైన భూముల సేకరణ ప్రక్రియ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది.ఈ ప్రాజెక్టు కింద మొత్తం 965 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మించాల్సి ఉంది. దీనికి 2 వేల 650 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేసి, ఒడిశాలోని దామ్రా నుంచి శ్రీకాకుళం వరకు సుమారు 516 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తి చేశారు. శ్రీకాకుళం నుంచి కాకినాడ వరకు సుమారు 320 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉంది. కాకినాడ-విశాఖపట్నం మధ్య 188 కిలోమీటర్లు, శ్రీకాకుళం-విశాఖపట్నం మధ్య 112 కిలోమీటర్ల పైప్‌లైన్, 2 దశల్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ అభివృద్ధి చేయడం ద్వారా ఏపీ, ఒడిశాలోని పలు జిల్లాల్లో ఇళ్లు, పరిశ్రమలు, ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్‌కు పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ఒప్పందం మేరకు నిధులను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం కేటాయించకపోవడంతో రాష్ట్రంలోని పనులు మధ్యలోనే నిలిచిపోయాయి.2022లో ప్రాజెక్టు చేపట్టిన తర్వాత 350 కోట్ల రూపాయలతో పైప్‌లైన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. గెయిల్ భాగస్వామ్యంతో పనులు నిర్వహించేందుకు ఏపీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేసింది. ఆ తర్వాత మిగిలిన నిధులు విడుదల చేయకపోవడం, పనులు జాప్యం కావడంతో కేంద్ర పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు 2023లో ప్రాజెక్టును రద్దు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు తిరిగి చేపట్టేందుకు వీలుగా కేంద్రంతో సంప్రదింపులు జరిపింది. ప్రాజెక్టు వ్యయంలో రాష్ట్ర వాటా మొత్తాన్ని భరించే పరిస్థితి లేదని కేంద్రానికి తెలిపింది. దీనిపై సంప్రదింపుల తర్వాత ప్రాజెక్టు తిరిగి ప్రారంభించేందుకు కేంద్రం అనుమతించడంతో పాటు వ్యయం మొత్తాన్ని గెయిల్ భరించేలా నిర్ణయించింది.రాష్ట్ర ప్రభుత్వంతో ప్రాజెక్టు పనులపై చర్చించేందుకు గెయిల్‌కు చెందిన ఉన్నతస్థాయి అధికారుల బృందం త్వరలో ఏపీ రానుంది. గతంలో ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌ను ఇంజినీర్ల బృందం పరిశీలించి వినియోగించుకునేందుకు ఏ మేరకు అవకాశం ఉందనే దానిపై నిర్ణయం తీసుకుంటుంది. ఒకవేళ పైప్‌లైన్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేస్తుంది. పైప్‌లైన్ అందుబాటులోకి వస్తే విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం, వివిధ పరిశ్రమలకు అవసరమైన గ్యాస్ పైప్ లైన్ ద్వారా అందించడం సాధ్యమవుతుంది. దీంతో పాటు కాకినాడ పరిధిలో కొత్తగా ఏర్పాటవుతున్న పరిశ్రమలు, ప్రాంతీయ ఇంధన కేంద్రాలకు గ్యాస్ రవాణాకు ఉన్న ఇబ్బందులు తొలగిపోనున్నాయి.

# అమరావతి ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై విచారణ

**పిటిషనర్ వాదనను తోసిపుచ్చిన హైకోర్టు**

**అమరావతి ఓఆర్ఆర్ విజయవాడ సౌత్‌ఈస్ట్, నార్త్‌ఈస్ట్ అలైన్‌మెంట్‌లను నిర్ణయించడంలో ఎన్‌హెచ్ఏఐ అధికారులు పలు అంశాలను విస్మరించారంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి**

అమరావతి ఓఆర్ఆర్ విజయవాడ సౌత్‌ఈస్ట్ , నార్త్‌ఈస్ట్ అలైన్‌మెంట్‌లను సవాలు చేస్తూ కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూర్ గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు కనిగంటి ఆంజనేయ ప్రసాద్ వేసిన పిల్ పై హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కోర్టుకు చెప్పిన వివరాలను రాతపూర్వకంగా తమ ముందు ఉంచాలని ఎన్‌హెచ్ఏఐ తరపు న్యాయవాదికి ధర్మాసనం సూచించింది. మరోవైపు ఈనెల 19న టెండర్లు తెరవబోతున్నారని, ఈ ప్రక్రియను నిలువరించాలని పిటిషనర్ తరపు న్యాయవాది చేసిన అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు విజయవాడ సౌత్‌ఈస్ట్, నార్త్‌ఈస్ట్ అలైన్‌మెంట్లను నిర్ణయించే విషయంలో ఎన్‌హెచ్ఏఐ అధికారులు పలు అంశాలను విస్మరించారంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టులోవాదనలు ముగిశాయి. విచారణ సందర్భంగా కోర్టుకు చెప్పిన వివరాలను రాతపూర్వకంగా తమ ముందు ఉంచాలని ఎన్‌హెచ్ఏఐ తరపు న్యాయవాదికి ధర్మాసనం సూచించింది. మరోవైపు ఈనెల 19న టెండర్లు తెరవబోతున్నారని ఈ ప్రక్రియను నిలువరించాలని పిటిషనర్ తరపు న్యాయవాది చేసిన అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. తదుపరి విచారణను వారం రోజులకు వాయిదా వేస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.అమరావతి ఓఆర్ఆర్ విజయవాడ సౌత్‌ఈస్ట్ , నార్త్‌ఈస్ట్ అలైన్‌మెంట్‌లను సవాలు చేస్తూ కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూర్ గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు కనిగంటి ఆంజనేయప్రసాద్ హైకోర్టులో పిల్ వేశారు. 'అలైన్‌మెంట్ నిర్ణయానికి ముందు డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు రూపొందించకుండా అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ కమిటీ ఆమోదం తీసుకోకుండా ఓఆర్ఆర్ ప్రాజెక్ట్‌కు టెండర్లు పిలిచారని కోర్టులో వాదించారని పరిపాలనా పరమైన అనుమతులు లేవన్నారు. క్యాబినెట్ ఆమోదం లేదని కోర్టుకు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం సూచించిన అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారన్నారు.ఓఆర్ఆర్ ఆగ్నేయ, ఈశాన్య అలైన్‌మెంట్ రాష్ట్ర, రాజధాని అమరావతి ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందన్నారు. నైరుతి, వాయువ్య కారిడార్ అలైన్‌మెంట్లతో పోలిస్తే ఆగ్నేయ, ఈశాన్య అలైన్‌మెంట్ నిర్ణయంతో ఓఆర్ఆర్ రహదారిని 10 కి.మీ లోపలకు జరిపారన్నారు. రాజధాని అమరావతిని కేంద్రంగా తీసుకొని ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను నిర్ణయించాల్సి ఉండగా విజయవాడను కేంద్రంగా తీసుకున్నారన్నారు. అలైన్‌మెంట్ల నిర్ణయం భవిష్యత్తు తరాలకు ప్రయోజనం కలిగించేలా దూర దృష్టితో ఉండాలన్నారు. అందుకు భిన్నంగా అలైన్‌మెంట్లు ఉన్నాయి. ఈనెల 19న టెండర్లు తెరవబోతున్నారు. ఈ ప్రక్రియను నిలువరించాలని హైకోర్టును కోరారు.ఎన్‌హెచ్ఏఐ తరపు న్యాయవాది తాండవ యోగేష్ వాదనలు వినిపించారు. రాష్ట్ర విభజన చట్టంలోని నిబంధనల ప్రకారం ఏపీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందులో భాగంగా అమరావతి ఓఆర్ఆర్‌ను కేంద్రం




చేపట్టిందని తెలిపారు. రాజధాని అమరావతి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఓఆర్ఆర్ అలైన్‌మెంట్లను నిర్ణయించారు. స్థిరాస్తి వ్యాపారులకు ప్రయోజనం చేసేందుకు అలైన్‌మెంట్లను నిర్ణయించారని పిటిషనర్ ఆరోపణ చేయడం తప్ప ఆధారాలను కోర్టుకు ఇవ్వలేదన్నారు. రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఎలా ఉండాలని పిటిషనర్ నిర్ణయించలేరని తెలిపారు.అనధికారిక లేఅవుట్లకు నష్టం జరగకుండా చూసేందుకు పిటిషనర్ పిల్ వేసినట్లు అనుమానం కలుగుతోందన్నారు. డీపీఆర్ ఆమోదం పొందిన తర్వాతే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలని పిటిషనర్ చేస్తున్న వాదన సరికాదన్నారు. ప్రాజెక్ట్ పనుల పురోగతి ఆధారంగా వివిధ దశల్లో డీపీఆర్ రూపుదిద్దుకుంటుందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రాజెక్ట్‌కు సాంకేతిక అనుమతులు లభించాయని క్యాబినెట్ నుంచి లాంఛనప్రాయమైన అనుమతి లభించాల్సి ఉందన్నారు. ఇలాంటి విషయాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను వారం రోజులకు వాయిదా వేసింది.

# విజయవాడ చెంతనే బుల్లెట్ రైలు!

**13 కిలోమీటర్ల దూరంలోనే అమరావతి హైస్పీడ్ స్టేషన్**

**అమరావతి రైల్వే స్టేషన్‌ను విజయవాడకు కేవలం 13 కిలోమీటర్ల దూరంలోనే నిర్మించనున్నారు**

**రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ కార్పొరేషన్ సమ్మతించింది**



బుల్లెట్ రైళ్ల పరుగులు పెట్టేలా నిర్మించనున్న హైస్పీడ్ రైల్ కారిడార్‌లో అమరావతి రైల్వే స్టేషన్‌ను విజయవాడకు కేవలం 13 కిలోమీటర్ల దూరంలోనే నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ కార్పొరేషన్ సమ్మతించింది. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా చెన్నై వెళ్లే ఈ కారిడార్ విజయవాడకు దూరంగా ఉంటే, నగరవాసులు బుల్లెట్ రైల్ కోసం స్టేషన్‌కు చేరుకోవడానికి రోడ్డు మార్గంలో వాహనాల్లో సుదూర ప్రయాణం చేయాల్సి ఉంటుంది. దీనికి బదులు వీలైనంత తక్కువ దూరంలో ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అందుకే విజయవాడకు 13 కిలోమీటర్ల దూరంలోనే అందుబాటులో ఉండేలా అమరావతి స్టేషన్‌ను ప్రతిపాదించారు. హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్ ఏపీలోని దాచేపల్లి, అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి మీదుగా చెన్నైకి చేరుకుంటుంది. హైదరాబాద్--అమరావతి--చెన్నై కారిడార్ మొత్తం పొడవు 760 కిలోమీటర్లు కాగా, ఇందులో 518 కిలోమీటర్ల మేర ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వస్తుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతులు మంజూరు చేసింది. అయితే, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలైన్‌మెంట్ విషయంలో ఇంకా ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. శంషాబాద్, భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి మీదుగా ఈ కారిడార్ ఏపీలోకి ప్రవేశించేలా ఓ ఎలైన్‌మెంట్‌ను ప్రతిపాదించారు. ఇది హైదరాబాద్‌కు దూరమవుతుందని, ఈ కొత్త మార్గంలో కారిడార్ ఎందుకు అనేవాదన ఉండటంతో ఎలైన్‌మెంట్‌పై తేల్చడం లేదని తెలిసింది.తెలంగాణ ప్రభుత్వం నుంచి దీనిపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ కార్పొరేషన్ లిమిటెడ్ (నీనూ=జూ) అధికారులు ఫైనల్ లొకేషన్ సర్వే (ఖీూా), డీపీఆర్ తయారీని కూడా ప్రస్తుతానికి పక్కనపెట్టారు. ఏ మార్గంలో కారిడార్ వెళ్లాలనే దానిపై నిర్ణయం తీసుకున్నాక ఎఫ్ఎల్ఎస్ చేద్దామనే ఉద్దేశంతో ఉన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల రైల్వే బోర్డుకు తెలియజేసింది. దీనిపై బోర్డు స్థాయిలో నిర్ణయం తీసుకోవాలని సూచించారు.చెన్నై-బెంగళూరు కారిడార్ విషయంలోనూ ఇదే విధంగా సందిగ్ధత నెలకొంది. గతంలో తమిళనాడు ప్రభుత్వం పెరందూరు వద్ద విమానాశ్రయం నిర్మించాలని భావించింది. దీంతో చెన్నై-చిత్తూరు-బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్ ఎలైన్‌మెంట్ ఆ విమానాశ్రయానికి దగ్గరగా వెళ్లేలా ప్రతిపాదించారు. అయితే ఈ ఏడాది మే నెలలో అక్కడ ఏర్పడిన కొత్త ప్రభుత్వం, విమానాశ్రయ ప్రతిపాదనను పెరందూరు నుంచి మరో చోటుకు మార్పు చేసింది. దీంతో హైస్పీడ్ రైల్ కారిడార్ ఎటు నిర్మించాలనే దానిపై స్పష్టత లేదు.హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్ తిరుపతి మీదుగాను, చెన్నై-బెంగళూరు కారిడార్ చిత్తూరు మీదుగా వెళ్లేలా ప్రణాళిక ఉండటంతో ఈ కారిడార్లకు అనుసంధానం ఉండేలా తిరుపతి-చిత్తూరు మధ్య లింక్ కారిడార్ నిర్మించాలని ఏపీ ప్రభుత్వం గతంలో కోరింది. దీనికి కేంద్రం సమ్మతి తెలిపి, ఫైనల్ లొకేషన్ సర్వేకు ఆదేశించింది. ఇప్పుడు చెన్నై-బెంగళూరు కారిడార్ ఎలైన్‌మెంట్‌పై స్పష్టత లేకపోవడంతో, ఏపీ ప్రభుత్వం కోరిన తిరుపతి-చిత్తూరు లింక్ కారిడార్ ప్రతిపాదన తాత్కాలికంగా ఆగింది.

# వాహనదారులకు గుడ్ న్యూస్

**మూడేళ్ల తర్వాత మళ్లీ ఆర్సీ, డీఎల్ కార్డుల జారీ**

**ఏపీలో నిలిచిపోయిన ఆర్సీ, డీఎల్ కార్డుల పంపిణీ మళ్లీ మొదలైంది**

**55 లక్షల పెండింగ్ కార్డులను 6 నెలల్లో పంపిణీ చేయనున్నారు**




రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాహనదారులకు రవాణా శాఖ శుభవార్త చెప్పింది. మూడేళ్లుగా నిలిచిపోయిన డ్రైవింగ్ లైసెన్స్ (ణూ), వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (=జ) కార్డుల పంపిణీని మళ్లీ ప్రారంభించింది. ఈ స్మార్ట్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సుమారు 55 లక్షల మందికి భారీ ఊరట లభించింది. టెండరు దక్కించుకున్న గుత్తేదారు సంస్థ ఈ కార్డుల ముద్రణను వేగవంతం చేసింది. గత రెండు రోజుల నుంచి ఈ కార్డుల్లో వివరాలు ముద్రించి, నేరుగా పోస్టులో పంపే చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. త్వరలోనే ఈ పెండింగ్ కార్డులన్నీ దరఖాస్తుదారుల ఇళ్లకు చేరుకోనున్నాయి.వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఈ కార్డుల జారీలో తీవ్ర జాప్యం జరిగింది. సకాలంలో కార్డులు జారీ చేయకపోవడంతో వాహనదారులు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడ్డారు. పరిస్థితి చేయిదాటడంతో 2023 ఆగస్టు ఒకటి నుంచి వీటి జారీని రవాణా శాఖ పూర్తిగా ఆపేసింది. అంతేకాకుండా వీటి కోసం వసూలు చేసే ఫీజులను కూడా నిలిపివేసింది. దీంతో కొత్తగా వాహనాలు కొన్నవారు, లైసెన్సులు పొందిన వారు స్మార్ట్ కార్డులు లేక తీవ్ర అవస్థలు పడ్డారు. ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో సరైన పత్రాలు చూపించలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాహనదారుల సమస్యపై దృష్టి సారించింది. 2024 అక్టోబరు నుంచి ఆర్సీ, డీఎల్ కార్డులు మళ్లీ జారీ చేయాలని పక్కా నిర్ణయం తీసుకుంది. కార్డుల సరఫరా, ముద్రణ, ఇంటికి పోస్టులో పంపేందుకు పారదర్శకంగా టెండర్లు పిలిచింది. ఇందులో 'రోస్‌మెర్టా' అనే సంస్థ ఆగస్టులో బిడ్ దక్కించుకుంది. ఈ కార్డుల జారీ కోసం రవాణాశాఖ దరఖాస్తుదారుల నుంచి రూ.235 వసూలు చేస్తోంది. ఇందులో స్మార్ట్ కార్డు ధర కింద రూ.200, పోస్టల్ ఛార్జీల కింద రూ.35 తీసుకుంటున్నారు.టెండర్ దక్కించుకున్న సంస్థ సోమవారం నుంచి కార్డుల ముద్రణను అధికారికంగా మొదలుపెట్టింది. రవాణాశాఖలోని రీజనల్ కార్యాలయాల వారీగా ఈ ప్రక్రియను వేగవంతం చేశారు. విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో కార్డుల ముద్రణ సాగుతోంది. ప్రింట్ అయిన కార్డులను ఎప్పటికప్పుడు పోస్టల్ శాఖ ద్వారా దరఖాస్తుదారుల చిరునామాలకు పంపుతున్నారు. అయితే మొత్తంగా 55 లక్షల పెండింగ్ కార్డులు ఉండటంతో ఈ ప్రక్రియకు కొంత సమయం పట్టనుంది. ఇవన్నీ ముద్రించి, పోస్టులో పంపేందుకు సుమారు 6 నెలల వరకు సమయం పడుతుందని రవాణాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఏదేమైనా కార్డుల జారీ మళ్లీ మొదలుకావడంతో ఏపీలోని వాహనదారుల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# ఉచితంగా రూ.5 లక్షల బీమా.. 19న ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి




ప్రతి ఒక్కరికి ఆర్థిక భద్రత ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇంటి పెద్దకు తప్పకుండా ఆర్థిక భద్రత ఉండాలి. అందుకే బీమా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కేంద్రం కూడా బీమా సంబంధించి ప్రజల కోసం పలు బీమా పథకాలు తీసుకొచ్చింది. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలు తీసుకొచ్చింది. అయినప్పటికీ చాలా మంది వాటికి ప్రీమియం చెల్లించడం లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కోటి కుటుంబాలకు బీమా కల్పించేందుకు సిద్ధమైంది. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకు బీమా అందించాలని నిర్ణయించింది.ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నవంబర్ 19న సిద్దిపేటలో ప్రారంభించనున్నారు. ఈ పథకానికి ఇందిరమ్మ కుటుంబ బీమా పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం అండగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. బీమా చేసిన వ్యక్తి మరణించిన సందర్భంలో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా ప్రయోజనాన్ని ప్రభుత్వం నేరుగా అందనుంది. ఈ పథకం ఫారంలో దరఖాస్తు సంఖ్యతో పాటు లబ్ధిదారుల పూర్తి వివరాలను పారదర్శకంగా నమోదు చేసేలా కాలమ్స్ ఉంది. కుటుంబ పెద్దతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు, నామినీ ఎంపిక ప్రక్రియను సులభతరం చేస్తూ ఈ ఫారాన్ని డిజైన్ చేశారు. దరఖాస్తు ఫారం మొదటి భాగంలో ప్రదేశ వివరాలు కింద లబ్ధిదారుల నివాస ప్రాంత సమాచారాన్ని కోడ్‌లతో సహా తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఉచితంగా రూ.5 లక్షల బీమా.. ఇలా దరఖాస్తు చేసుకోండి..! ఇందులో జిల్లా, శాసనసభ నియోజకవర్గం పేరుతో పాటు వాటికి సంబంధించిన ప్రత్యేక కోడ్‌లను పొందుపరచాలి. నివాస ప్రాంతాన్ని గ్రామీణ, పట్టణ విభాగాలుగా విభజించగా, గ్రామీణ ప్రాంతాల వారు మండలం, రెవెన్యూ గ్రామం, గ్రామ పంచాయతీ, వార్డు కోడ్‌లతో పాటు వీధి పేరు, ఇంటి నంబరు రాయాల్సి ఉంటుంది. పట్టణ ప్రాంతాల లబ్ధిదారులు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, జోన్, సర్కిల్, వార్డు కోడ్‌లు, వీధి పేరు, ఇంటి నంబరు వివరాలను పూర్తిగా ఫిల్ చేయాలి. వీటితో పాటు లబ్ధిదారుడికి ఆహార భద్రతా కార్డు (రేషన్ కార్డు) నంబరు కలిగి ఉంటే దానిని నమోదు చేయడంతో పాటు కులం, మతం వివరాలను నిర్దిష్ట కోడ్‌ల రూపంలో తెలియజేయాల్సి ఉంటుంది. ఫారం రెండో విభాగంలో బీమా దారుడి వివరాలు, ఇతర కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక పట్టికలను ఇచ్చారు. ఈ పథకంతో పాటు రాష్ట్రంలోని అర్హులైన మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. సిద్ధిపేట సభలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకోసం చీరలను వెంటనే అన్ని జిల్లాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పంపిణీ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా జిల్లా యంత్రాంగాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ బీమా పథకంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# గుడ్ న్యూస్.. నవంబర్ 26న స్కూళ్లు, కాలేజీలు బంద్..!




నవంబర్ 26న ఏపీలోని పలు జిల్లాల్లో సెలవు ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ఉన్న నేపథ్యంలో ఈ నెల 26వ తేదీన సెలవు ఇవ్వనున్నట్లు అధికారులు ప్రకటించారు. 23 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఈ సెలవు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ రోజున ఎన్నికలు జరిగే కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో సెలవు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు స్థానిక ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులకు ఈ సెలవు ప్రకటిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సెలవు ఇచ్చిన నేపథ్యంలో ప్రతీఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఈ సెలవు ప్రకటించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశించింది. ఎన్నికలు జరగనున్న 23 ప్రాంతాల్లో తప్పనిసరిగా నవంబర్ 26న సెలవు ఉంటుంది. కాగా ఆ రోజు ఏపీలోని 4 నగరపాలక సంస్థలు, 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. మొత్తం 23 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్, విద్యాసంస్థలకు ఈ సెలవు ఉంటుంది. ప్రైవేట్ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీలో లక్షలాది ఉద్యోగాల జాతర.. కియా, గూగుల్, ఎల్జీ, కాగ్నిజెంట్ భారీ పెట్టుబడులు.. రాష్ట్రవ్యాప్తంగా మిగతా ప్రాంతాల్లో సెలవు ఉండదు. నవంబర్ 26న సెలవు ఉండే ప్రాంతాలు పరిశీలిస్తే.. ఇందులో మంగళగిరి-తాడేపల్లి, శ్రీకాకుళం, కాకినాడ, రాజమహేంద్రవరం, నగరపాలక సంస్థలతో పాటు 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నవంబర్ 26న పోలింగ్ నిర్వహించనున్నారు. అలాగే ఇదే రోజు 26 జిల్లాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగుతాయి. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలకు పోలింగ్ నిర్వహిస్తారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# భారీగా పెరిగిన బ్యాంక్ స్టాక్స్.. రికార్డ్ స్థాయిలో పెరిగిన బ్యాంక్ నిఫ్టీ..




బ్యాంకింగ్ స్టాక్‌లలో కొనుగోళ్ల కారణంగా నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ మంగళవారం రికార్డు స్థాయికి చేరింది. ఇంట్రాడేలో తొలిసారిగా 62,400 మార్కును దాటింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 5 శాతం వరకు లాభపడటంతో ఇండెక్స్ పుంజుకుంది. తగ్గుతున్న ప్రపంచ చమురు ధరలు బ్యాంకింగ్ స్టాక్‌ల పట్ల సానుకూల సెంటిమెంట్‌కు మద్దతునిచ్చాయి. ముడి చమురు ధరల తగ్గుదల భారతదేశ దిగుమతుల బిల్లును తగ్గించి, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచి, రూపాయిపై ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది వడ్డీ రేట్లపై ఆందోళనలను తగ్గించి మొత్తం ఆర్థిక దృక్పథాన్ని మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. తద్వారా రుణ కార్యకలాపాలకు, బ్యాంకుల పట్ల ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌కు మద్దతు లభిస్తుంది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ నవంబర్ 17న 866.3 పాయింట్లు లేదా 1.4 శాతం పెరిగి 62,442.20కి చేరుకుంది. ఇది ఫిబ్రవరి 3న తాకిన తన మునుపటి రికార్డు గరిష్ట స్థాయి 61,764ను అధిగమించింది. బ్యాంకింగ్ ఇండెక్స్‌లోని 14 భాగాలలో 12 లాభాల్లో ట్రేడయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 3 నుంచి ఏప్రిల్ 2 మధ్య బ్యాంకింగ్ సూచీ భారీ దిద్దుబాటుకు గురైంది. రికార్డు స్థాయి నుంచి సుమారు 20 శాతం క్షీణించి 49,954 స్థాయికి చేరిన తర్వాత బేర్ మార్కెట్ పరిధిలోకి జారుకుంది. అప్పటి నుంచి దాదాపు 26 శాతం కోలుకుంది. రాత్రికి రాత్రే కోటీశ్వరులైన ఉద్యోగులు.. వారి తలరాతను మార్చిన కంపెనీ షేర్లు.. కేవలం నవంబర్ నెలలోనే, ఈ సూచీ ఇప్పటివరకు దాదాపు 15 శాతం లాభపడింది. దీంతో 2021 ఫిబ్రవరిలో 14 శాతం పెరిగిన తర్వాత, ఇదే అత్యుత్తమ నెలవారీ పనితీరు దిశగా పయనిస్తోంది. స్టాక్స్‌లో, ప్రభుత్వ రంగ బ్యాంకులలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) 4.9 శాతం పెరిగింది. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 2.3 శాతం పెరిగింది. బ్యాంకు యాజమాన్యంతో సమావేశం అనంతరం మోతీలాల్ ఓస్వాల్, పీఎన్‌బీపై తన 'బై' రేటింగ్‌ను కొనసాగించింది. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్‌లోని 12 భాగస్వామ్య బ్యాంకులన్నీ లాభాలతో ట్రేడయ్యాయి. పంజాబ్ ఉ సింధ్ బ్యాంక్, పీఎన్‌బీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వంటివి 5 శాతం వరకు పెరిగి అగ్రగామిగా నిలిచాయి. ప్రైవేట్ రంగ బ్యాంకులన్నింటిలోనూ ఈ ర్యాలీ కనిపించింది. నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్ సుమారు 1 శాతం లాభపడగా, యాక్సిస్ బ్యాంక్, ఆర్‌బీఎల్ బ్యాంక్, బంధన్ బ్యాంక్ వంటివి 2 శాతం వరకు పెరిగాయి. నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్ కూడా దాదాపు 1 శాతం పెరిగింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు అందిస్తున్న బ్యాంకులు ఇవే..!




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటు పెంచిన తర్వాత పలు బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును పెంచాయి. అయితే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఎక్కువ వడ్డీ రేటు ఆఫర్ చేస్తుండగా.. వాటి తర్వాత ప్రైవేట్ బ్యాంకులు ఉన్నాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్ గరిష్టంగా 6.8 శాతం వడ్డీని ఇస్తుండగా హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ గరిష్టంగా 6.6 శాతం వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ 6.55 శాతం వడ్డీ చెల్లిస్తున్నాయి. ఇక ప్రభుత్వ రంగ బ్యాంకుల విషయానికి వస్తే బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ప్రత్యేక 500 రోజుల ఎఫ్డీ పథకంపై 6.85 శాతం వడ్డీని అందిస్తుండగా.. ఎస్బీఐ కొన్ని నిర్దిష్ట కాలపరిమితులపై గరిష్టంగా 6.45 శాతం వడ్డీని అందిస్తోంది. పెద్ద బ్యాంకులు సాధారణంగా తక్కువ వడ్డీ రేట్లను ఇస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అక్టోబర్-డిసెంబర్ 2026 కాలానికి పోస్ట్ ఆఫీస్ చిన్న పొదుపు రేట్లు మారలేదు. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ సుకన్య సమృద్ధి యోజన వర్తించే నిబంధనలు, షరతులు, అర్హతకు లోబడి 8.2 శాతం వరకు వడ్డీని అందిస్తున్నాయి. ణని ఎంచుకునేటప్పుడు అధిక వడ్డీ రేట్లు మాత్రమే పరిగణనలోకి తీసుకోకూడదని గమనించండి. భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. గుడ్ న్యూస్.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్.. సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సాధారణ డిపాజిటర్లకు ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 8.25 శాతం వడ్డీ అందిస్తుండగా అదే కాలపరిమితిపై సీనియర్ సిటిజన్లు 8.60 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మూడు సంవత్సరాల ఒక రోజు నుంచి మూడు సంవత్సరాల ఆరు నెలల వరకు కాలపరిమితి గల డిపాజిట్లపై సాధారణ డిపాజిటర్లకు 8.10 శాతం వరకు వడ్డీ చెల్లిస్తోంది. సీనియర్ సిటిజన్లకు 8.60 శాతం వరకు అందిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రత్యేక 666-రోజుల డిపాజిట్‌పై సాధారణ డిపాజిటర్లకు 8.10 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.50 శాతం అందిస్తోంది. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సాధారణ డిపాజిటర్లకు 8 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పెట్టుబడిదారులకు అధిక ఎఫ్డీ రాబడులను అందిస్తాయి. అయినప్పటికీ, పెట్టుబడిదారులు రాబడులను భద్రత, లిక్విడిటీ, కాలపరిమితితో సమతుల్యం చేసుకోవాలి. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ ప్రతి డిపాజిటర్‌కు ప్రతి బ్యాంకులో రూ.5 లక్షల వరకు డిపాజిట్లకు అసలు, వడ్డీతో సహా భీమా కల్పిస్తుందని కూడా గుర్తుంచుకోవాలి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# కొండెక్కిన కోడి గుడ్ల ధరలు.. ఒక్కో కోడి గుడ్డ ధర రూ.9..!



కోడి గుడ్ల ధరలు కొండెక్కాయి. రిటైల్ మార్కెట్ ఒక్కో కోడి గుడ్డు రూ.8.50 నుంచి రూ.9 పలుకుతుంది. దీంతో కోడి గుడ్ల కొనడం సామాన్యులకు భారంగా మారింది. హైదరాబాద్ లో రిటైల్ మార్కెట్‌లో ఒక్కో గుడ్డు ధర రూ.9 రూపాయల వరకు పలుకుతోంది. 12 గుడ్లు కొనాలంటే రూ.108 చెల్లించాల్సి వస్తోంది. హోల్ సేల్ లో ఒక్కో కోడి గుడ్డు రూ.8 నుంచి రూ.8.5 పలుకుతుంది. ప్రస్తుతం చలి కావడం, పైగా వచ్చే నెలలో క్రిస్మస్, న్యూ ఇయర్ ఉండడం వల్ల కోడి గుడ్ల ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతానికి కోడి గుడ్ల ధరలు పెరగడానికి ప్రధాన కారణం దాణా ఖర్చులు భారీగా పెరగడం. పౌల్ట్రీ పరిశ్రమలో కోళ్లకు మొక్కజొన్న, సోయాబీన్, నూకలు ఆహారంగా ఇస్తారు. ప్రస్తుతం మక్కల ధరలు భారీగా పెరిగాయి. అటు నూకల ధరలు కూడా పెరిగాయి. గత ఏడాది కిలో మొక్కజొన్న ధర దాదాపు రూ.19 ఉండగా ఇప్పుడు కిలో రూ. 34కు చేరింది. నూకల ధర కూడా కిలో రూ.14 నుంచి రూ.32కు పెరిగింది. మొక్కజొన్నను ఇథనాల్ తయారీకి ఉపయోగించడంతో డిమాండా భారీగా పెరిగింది. ఫలితంగా మక్కలు ధరలు పెరిగాయి. పెట్రోల్‌లో కలిపే ఇథనాల్ తయారీకి మొక్కజొన్నను ఎక్కువగా ఉపయోగిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. అందుకే పౌల్ట్రీ పరిశ్రమకు అందుబాటులో ఉండే మొక్కజొన్నపై డిమాండ్ ఒత్తిడి పెంచిందని చెబుతున్నారు. స్మార్ట్ ఫోన్ల ధరలు పెంచిన శామ్‌సంగ్, షావోమి.. మిగతా బ్రాండ్లు కూడా పెరిగే అవకాశం..! మరోవైపు మహారాష్ట్ర, కర్ణాటక వంటి ప్రధాన మొక్కజొన్న పండించే రాష్ట్రాల్లో వర్షపాతం లోటు కారణంగా ఈ ఏడాది ఖరీఫ్ మొక్కజొన్న ఉత్పత్తి 15 నుంచి 16 శాతం తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఎన్ లీనో కారణంగా ధరలు పంటల దిగుబడి భారీగా తగ్గే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వ్యాపారులు మొక్కజొన్న కొని నిల్వ చేసుకుంటున్నారు. దీంతో మక్కలకు డిమాండ్ పెరగడం వల్ల ధరలు పెరుగుతున్నాయి. పౌల్ట్రీ యజమానులకు పౌల్ట్రీ నిర్వహణ ఖర్చు పెరగడంతో వారు ధరలు పెంచుతున్నారు. సాధారణంగా డిసెంబర్, జనవరి నెలల్లో చికెన్, గుడ్లు ఎక్కువగా తింటారు. ముఖ్యంగా ఉత్తరాది చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి గుడ్ల వినియోగం ఎక్కువగా ఉంటుంది. డిమాండ్ కు సరిపడ గుడ్ల ఉత్పత్తి లేకుంటే ధరలు పెరుగుతాయి. డిసెంబర్ గుడ్ల ధర ఒక్కోటి రూ.10 చేరిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. డిసెంబర్ నాటికి గుడ్లు, చికెన్ ధరలు 25 నుంచి 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. డిస్క్లెమర్ ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఎన్విడియా చిప్స్ చైనాకు బంద్ అమెరికా ఆంక్షల వెనుక అసలు కథ!



ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్.. ఓ చైనా మహిళా గూఢచారితో అక్రమ సంబంధం పెట్టుకున్నారని, దాని ద్వారానే అమెరికా ఆంక్షలను దాటుకుని సింగపూర్ మీదుగా చైనాకు బిలియన్ల డాలర్ల విలువైన ఎన్విడియా ఏఐ చిప్‌లు చేరాయని ఆరోపణలు వస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో, ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం ఆగ్నేయాసియా దేశాలను లక్ష్యంగా చేసుకుని కొత్త ఆంక్షలను విధించింది. ఈ కొత్త నిబంధనల ద్వారా అమెరికా కంపెనీల చిప్‌లు చైనాకు చేరకుండా పూర్తిగా అడ్డుకోవాలని ట్రంప్ సర్కార్ నిర్ణయించింది. ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్.. భారీ ర్యాలీ తరువాత ఈ ఏఐ స్టాక్స్ కుప్పకూలాయి.. అసలేం జరిగింది.. తాజా నిబంధనల ప్రకారం.. సింగపూర్, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా వంటి దేశాల్లోని డేటా సెంటర్ కంపెనీలు ఇకపై ఎన్విడియాతో పాటు ఇతర అమెరికన్ కంపెనీల నుంచి ఏఐ చిప్‌లు కొనాలంటే, అమెరికా ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. ఈ లైసెన్స్ లేని ఏ కంపెనీ కూడా అమెరికా సంస్థల నుంచి చిప్‌లను కొనుగోలు చేయలేదని యూఎస్ వాణిజ్య విభాగం సోమవారం స్పష్టం చేసింది. ఉద్యోగం దొరకక... రెండు నెలల జీతం ఆఫర్ చేసిన జెన్-జీ! గత కొన్నేళ్లుగా ఆగ్నేయాసియా దేశాలు ఏఐ టెక్నాలజీ అభివృద్ధి, శిక్షణలో వేగంగా పురోగమిస్తున్నాయి. దీంతో అక్కడ డేటా సెంటర్ల సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అధిక భాగం చైనాకు చెందిన అలీబాబా, బైట్‌డాన్స్ వంటి కంపెనీల ఏఐ మోడల్స్ అభివృద్ధికి ఉపయోగపడుతోంది. ఉదాహరణకు, చైనా ఏఐ కంప్యూటింగ్ పవర్‌లో దాదాపు 30 శాతం విదేశీ డేటా సెంటర్ల నుంచే అందుతోందని అంచనా. ఈ నేపథ్యంలో, ఆగ్నేయాసియా దేశాలకు వెళ్లే అమెరికన్ ఏఐ చిప్‌లను నియంత్రించేందుకు అమెరికా ప్రభుత్వం 132 పేజీల కఠిన నిబంధనలతో రంగంలోకి దిగింది. చైనా కోసం ఎన్విడియా వంటి కంపెనీలు ప్రత్యేకంగా తయారు చేసిన 'స్టెప్-డౌన్' చిప్‌లు కూడా ఈ కొత్త ఆంక్షల పరిధిలోకి వస్తాయని భావిస్తున్నారు. దీనివల్ల చిప్ కంపెనీల ఆదాయం మరింత తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఎన్విడియాలో పెట్టుబడి పెట్టిన భారతీయ మ్యూచువల్ ఫండ్లు ఇవే..! అమెరికా ప్రభుత్వం సింగపూర్, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియాతో పాటు బ్రెజిల్‌ను కూడా ఈ ఆంక్షల జాబితాలో చేర్చింది. అమెరికా విధించిన ఈ కొత్త నిబంధనలను సింగపూర్, బ్రెజిల్ ప్రభుత్వాలు తీవ్రంగా సమీక్షించడం ప్రారంభించాయి. ఈ నిబంధనలు తమ వాణిజ్యానికి అడ్డంకిగా మారుతాయా అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నాయి.

# దుబాయి లక్కీ డ్రాలో 200 గ్రాముల బంగారం గెలుచుకున్న భారతీయుడు..




యూఏఈలోని బిగ్ టికెట్ లక్కీ డ్రాలో కేరళకు చెందిన భారతీయ సూపర్ మార్కెట్ ఉద్యోగికి భారీ బహుమతి వచ్చింది. 37 ఏళ్ల షఫీ పొక్కులంగర బప్పూహాజీ 200 గ్రాముల 24 క్యారెట్ల బంగారు బార్‌ను గెలుచుకున్నారు. తన తండ్రికి అదృష్ట సంఖ్యగా భావించే నంబర్‌తో టికెట్ కొనుగోలు చేయడం తనకు కలిసి వచ్చిందని చెప్పారు. బిగ్ టికెట్ సిరీస్ 292లో ఐదుగురు విజేతల్లో షఫీ ఒకరు. గత మూడేళ్లుగా ఆయన 15 నుంచి 20 మంది స్నేహితులతో కలిసి బిగ్ టికెట్‌లో పాల్గొంటున్నారు. అయితే తాను గెలిచిన విషయాన్ని బిగ్ టికెట్ నిర్వాహకుల నుంచి కాకుండా స్నేహితుడి ఫోన్ ద్వారా తెలుసుకున్నారు. ఆ తర్వాత వెబ్‌సైట్‌లో ఫలితాలు పరిశీలించడంతో విజయం ఖరారైంది.ఈ బంగారు బార్‌ను విక్రయించి యూఏఈలో సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని షఫీ, ఆయన స్నేహితులు భావిస్తున్నారు. ఈ విజయం తమ కలను సాకారం చేసుకునేందుకు ఉపయోగపడుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. నవంబర్ 16 నాటికి యూఏఈలో 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు 460 ధరమ్స్ పైగా ఉంది. ఈ లెక్కన 200 గ్రాముల బంగారు బార్ విలువ 92,000 ధరమ్స్ మించి ఉండవచ్చు. అయితే విక్రయించే సమయానికి మార్కెట్ ధరను బట్టి అసలు విలువ మారే అవకాశం ఉంది. మరో విజేత 25 ఏళ్ల అన్వాద్ వీఎం. కేరళకు చెందిన ఆయన రెండేళ్లుగా అల్ ఐన్‌లో నివసిస్తూ సేల్స్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ూశ్రీంశీ =ష్ణఎ బంగారం ధరలు తగ్గాయి.. పసిడి రేటు 

# చాలా ఇష్టంతో 'బిజిలీ'గా చేశా : రుహానీ శర్మ

ఆకాశంలో ఒక తార సినిమా కథకు తాను పర్సనల్ గా బాగా కనెక్ట్ అయ్యానని చెప్పారు హీరోయిన్ రుహానీ శర్మ. ఈ చిత్రంలో ఆమె బిజిలీ అనే పాత్రలో నటిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని లైట్‌బాక్స్ మీడియా ఆధ్వర్యంలో సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మించగా, స్వప్న సినిమా, గీతా ఆర్ట్స్ సమర్పిస్తున్నారు. ఈ నెల 20 ఆకాశంలో ఒకతార సినిమా రిలీజ్ కు రాబోతోంది. రీసెంట్ గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రుహానీ శర్మ స్పీచ్ స్పెషల్ అట్రాక్షన్ గా మారింది. హీరోయిన్ రుహానీ శర్మ మాట్లాడుతూ - ఆకాశంలో ఒక తార సినిమా కథకు నేను పర్సనల్ గా బాగా కనెక్ట్ అయ్యాను. ఈ కథలో అమ్మాయిలాగే నేను కూడా హిమాచల్ ప్రదేశ్ లోని ఒక ఊరి నుంచి వచ్చాను. నేను హీరోయిన్ గా మారి ఇలాంటి వేదిక మీద నిలబడి మాట్లాడతానని ఎవరైనా అప్పుడు చెప్పి ఉంటే నమ్మేదాన్ని కాదు. పరిస్థితుల కారణంగా మన కలల్ని చిన్నవి చేసుకోకూడదు. ఈ చిత్రంలో బిజిలీ అనే పాత్రలో నటిస్తున్నాను. ఈ క్యారెక్టర్ ను చాలా ఇష్టపడి చేశాను. క్యారెక్టర్ నిడివి ఎంత ఉంది అనేకంటే ఆ పాత్ర కథలో ఎంత కీలకంగా ఉందనేది చూసుకుంటాను. అందుకే ఈ రోల్ చేశాను. మీరంతా మా మూవీని, నా పర్ ఫార్మెన్స్ ను ఇష్టపడతారని నమ్ముతున్నాను'అన్నారు.



# సినీ ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్.. రమ్యకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు



చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ఉందనే చర్చ ఎప్పటి నుంచో నడుస్తోంది. దీనిపై కొంతమంది తారలు బహిరంగంగా స్పందించారు కూడా. కొంతమంది తమకు అలాంటి పరిస్థితులు ఎదురుకాలేదని చెప్తే..మరికొంతమంది మాత్రం క్యాస్టింగ్ కౌచ్ ఉందని చెబుతూ..తమకు ఎదురైన చేదు అనుభవాలను పంచుకున్నారు. తాజాగా దీనిపై సీనియర్ నటి రమ్యకృష్ణ కూడా స్పందించింది. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. 'క్యాస్టింగ్ కౌచ్ అనేది అప్పుడూ ఉంది. ఇప్పుడూ కొనసాగుతుంది. భవిష్యత్తులోనూ కొనసాగుతుంది. ఈ విషయంలో నో చెప్పడానికి వీల్లేదు. దానికి ఓకే చెప్పాలా? నో చెప్పాలా? అనేది నీ చేతుల్లో ఉంది. బలవంతంగా, తప్పనిసరి పరిస్థితుల్లోనో లేదంటే ఇష్టపూర్వకంగానే ఇది జరగొచ్చు. మా ప్రొఫెషన్ గ్లామర్ ప్రపంచం చుట్టూ తిరుగుతుంటుంది.. ప్రజలు మా గురించి ఎక్కువగా మాట్లాడుకుంటారు. కానీ బయట చాలా చోట్ల జరుగుతోంది. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లోనూ, అన్ని రంగాల్లోనూ ఇది ఉంది. ప్రస్తుతం ఆడ, మగ తేడా లేకుండా జరుగుతోంది' అని రమ్యకృష్ణ చెప్పుకొచ్చింది. రమ్యకృష్ణ సినీ కెరీర్ విషయానికొస్తే..80, 90 దశకాలలో దక్షిణాదిలో అగ్రనటిగా వెలుగొందారు. చిరంజీవి, నాగార్జున,వెంకటేష్, రజనీకాంత్ ఇలా ఎంతో మంది స్టార్ హీరోలతో కలిసి పని చేశారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధన్యమున్న రోల్స్‌తో అలరించారు. 40 ఏళ్ల కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో వందలాది చిత్రాల్లో నటించారు. పెళ్లి తర్వాత కూడా నటిగా కొనసాగారు. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా బిజీ అయిపోయారు.

# ఓటీటీలోకి ప్రశాంత్ నీల్ హారర్ థ్రిల్లర్ '418'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే!




సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కిన సరికొత్త భయానక హారర్ థ్రిల్లర్ చిత్రం '418'. కీర్తన్ నాదగౌడ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా అక్టోబర్ 23న థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను భయాందోళనకు గురిచేసింది. బిగ్ స్క్రీన్ పై ఈ సరికొత్త అనుభూతిని మిస్ అయిన హారర్ మూవీ ప్రియుల కోసం ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ గుడ్ న్యూస్ చెప్పింది. థియేట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ఓటీటీలోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది. నవంబర్ 19 నుంచి ఈ హారర్ థ్రిల్లర్ నెట్‌ఫ్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ కానుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్-ఇండియా లెవెల్‌లో ఐదు ప్రధాన భాషల్లో ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులను అలరించనుంది. చైత్ర జె ఆచార్, సూర్య రాజ్, చరణ్ లక్కరాజు తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి వెంకీ జీజీ సంగీతం అందించగా, ప్రశాంత్ నీల్ ప్రెజెన్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. కథ విషయానికి వస్తే.. సిటీకి దూరంగా ఉండే ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఏళ్ల తరబడి మూసి ఉన్న ఆ హాస్టల్‌ను తిరిగి తెరిచినా, అందులోని '418' నంబర్ గది మాత్రం అలాగే లాక్ చేయబడి ఉంటుంది. ఆ గది చుట్టూ అల్లుకున్న అతీంద్రియ శక్తులు, భయానక వాతావరణం, వివేక్ అనే విద్యార్థికి ఎదురయ్యే ఊహించని షాకింగ్ పరిణామాలు ప్రేక్షకులను సీట్లో కూర్చోనివ్వకుండా భయపెడతాయి. థియేటర్లలో ప్రేక్షకులను వణికించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

# వన్ మోర్ ఛాన్స్.. కాల్పుల ఘటన తర్వాత రీఎంట్రీ ఇచ్చిన టైగర్ ష్రాఫ్!



ముంబైలోని జుహులో తన కారుపై జరిగిన కాల్పుల ఘటన నుంచి తృటిలో తప్పించుకున్న బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ఎట్టకేలకు సోషల్ మీడియాలోకి రీఎంట్రీ ఇచ్చారు. సుష్రత్ భరూచాతో కలిసి నటిస్తున్న తన కొత్త మ్యూజిక్ సింగిల్ టీజర్‌ను ఆయన అభిమానులతో పంచుకున్నారు. అయితే, ఈ పోస్ట్‌కు ఆయన పెట్టిన "వన్ మోర్ ఛాన్స్, వన్ మోర్ డాన్స్" అనే క్యాప్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అక్టోబర్ 18న జరిగిన కాల్పుల ఘటన తర్వాత, ఆయన చేసిన ఈ పోస్ట్ జీవితంపై మరో అవకాశం అనే అర్థాన్ని ఇస్తోందంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు. గత నెల అక్టోబర్ 18న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఫుట్‌బాల్ ప్రాక్టీస్ ముగించుకుని కారులో వస్తున్న టైగర్ ష్రాఫ్ లక్ష్యంగా దుండగులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో టైగర్ ప్రాణాలతో బయటపడినప్పటికీ, ఆయన డ్రైవర్ మరియు ఒక వ్యక్తి గాయపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా దర్యాప్తు చేపట్టి, నవంబర్ 15 నాటికి సుమారు 14 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ తీవ్రమైన ఘటన తర్వాత సోషల్ మీడియాకు దూరంగా ఉన్న టైగర్ ష్రాఫ్, ఇప్పుడు తన కొత్త ప్రాజెక్ట్‌తో తిరిగి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడిన తర్వాత చేసిన ఈ పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది

# విజయ్ దేవరకొండ 'రణబాలి'కి ఓటీటీలో అద్భుతమైన స్పందన

## నెట్‌ఫ్లిక్స్‌లో ట్రెండింగ్!



విజయ్ దేవరకొండ హీరోగా, రష్మిక మందన్న హీరోయిన్‌గా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' ఇటీవల నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. థియేటర్ల తర్వాత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో అడుగుపెట్టిన ఈ చిత్రానికి ఊహించని విధంగా భారీ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా హిందీ ప్రేక్షకులతో పాటు వివిధ భాషల ప్రేక్షకులు ఈ సినిమాపై తీవ్ర ఆసక్తి చూపుతున్నారు. ఈ చిత్రంలో చూపించిన చారిత్రక సంఘటనలు, బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చకు దారితీశాయి. కొంతమంది బ్రిటన్ నెటిజన్లు సినిమాలో చూపించిన బ్రిటిష్ పాలన విధానాలపై స్పందిస్తుండగా, మరికొందరు వలసవాద పాలనలో భారతీయులు పడిన నష్టాలు మరియు జరిగిన దారుణాలను గుర్తుచేస్తూ పోస్టులు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమాలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ, పవర్‌ఫార్మెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయని, జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా అద్భుతంగా నటించారని నెటిజన్లు కొనియాడుతున్నారు. దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ టేకింగ్, చరిత్రను నిజాయితీగా తెరకెక్కించిన విధానంపై కూడా ప్రశంసల జల్లు కురుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి అజయ్-అతుల్ సంగీతం అందించగా, టి-సిరీస్ సమర్పించింది. మొత్తానికి ఓటీటీలో వస్తున్న రెస్పాన్స్‌తో 'రణబాలి' సినిమా సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040